స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

నంపుటి 15 సంచిక 128 | హైదరాబాద్ శుక్రవారం 18-5-1962 | 4 పేజీలు 7 నయాపైసలు

ఫిలిం పారిశ్రామిక ప్రతినిధి వర్గం

న్యూఢిల్లీ, మే 17

వల్చిమూనియాకు ఒక సౌహార్ద ఫిలిం పారిశ్రామిక ప్రతినిధివర్గాన్ని పంపాలన్న ప్రతిపాదనను పరిశుద్ధంగా పరిశీలిస్తామని కేంద్ర సమాచార, రేడియో శాఖామంత్రి, డాక్టర్ వెంకటాడ గోపాలరెడ్డి యీవాళ లోక్‌సభలో శ్రీసుబోధ్ హన్‌స్థా అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు.

భారత ఫిలిం పారిశ్రామిక సమాఖ్యతో సంప్రదిస్తూ వివరాలు పొందిస్తున్నారని కూడా ఆయన తెలియజేశారు.

27వ వేల టెలిఫోను లైనుల నిర్మాణం

న్యూఢిల్లీ, మే 17

కృషీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో మిగిలిన 4 సంవత్సరాల లోనూ సుమారు 3,75,000 టెలిఫోను లైనులను ఏర్పాటు చేసి తద్వారా కొత్త టెలిఫోను కనెక్షన్ల అవసరాలు తీరగలవని కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రి శ్రీజగజీవన్ రామ్ యీవాళ లోక్‌సభలో శ్రీ శివసరణ్ గుప్తా అడిగిన ప్రశ్నకు యిచ్చిన లిఖిత సమాధానంలో తెలియ చేశారు.

1962 మార్చి 31 వ తేదీనకూ 862817 టెలిఫోను కనెక్షన్లు కావాలని కోరడం జరిగినదని కూడ ఆయన తెలియజేశారు.

లావోస్ మిశ్రమ మంత్రివర్గ నిర్మాణ చర్చలు

షరతులు లేకుండా పూనుకోడానికి తటస్థవర్గ, వామపక్షాలవారి ఇష్టత

వియంటియాన్, మే 17

లావోస్ దక్షిణ పక్ష ప్రభుత్వంతో షరతులేమీ లేకుండానే మిశ్రమ ప్రభుత్వ స్థాపనకై చర్చలకు తాము ఇష్టపడుతున్నామని లావోస్ తటస్థవర్గం, కమ్యూనిస్టు అనుకూలవర్గం ప్రతినిధులు అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌కు తెలిపారు.

అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ అవతార్ సింగ్ (భారతదేశం) నిన్న తటస్థవాదవర్గం కేంద్రమైన ఖాంఘే (మధ్య లావోస్) నుండితిరిగివచ్చి ఈవిషయం చెప్పారు.

లావోస్ ప్రభుత్వ సేనలు ఎదురుదాడికి పూనుకోకపోతే తాము ఛాయి సరిహద్దుల్లోని హోయి సే గ్రామంలోకి ప్రవేశించబోమని వామపక్ష వర్గాలు తెలిపాయట హోయిసే నగరానికి అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ వారు ప్రతినిధుల్ని పంపితే తమకభ్యంతరంలేదు గాని యుద్ధవిరమణరేఖ వెనుకకు తాము ఉపసంహరించుకొనేది లేనిది చెప్పలేమని వామపక్ష వర్గాలన్నట్లు శ్రీ అవతార్ సింగ్ చెప్పారు.

మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటు పై చర్చలకు పూనుకోవాలంటే రక్షణ, దేశీయాంగ వ్యవహారశాఖలు తటస్థ వర్గ మంత్రుల కివ్వాలన్న షరతొకటి మనుపు చెప్పబడిఉంది.

నల్లగొండజిల్లా లైబ్రరీ అధారిటీ

అధ్యక్షుడుగా డా॥ జి. హెచ్. వి. శర్మ ఎన్నిక

నల్గొండ, మే 17

నల్గొండజిల్లా లైబ్రరీ అధారిటీకి అధ్యక్షుడుగా డా॥ జి. హెచ్. వి. శర్మ ఎన్నికయ్యారు.

నిన్న జిల్లాకేంద్ర గ్రంథాలయంలో అధ్యక్ష ఎన్నికకు జిల్లా లైబ్రరీ అధారిటీస్ సభ్యుల సమావేశం జరిగింది. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సోమసుందరం అధ్యక్షత వహించారు.

శ్రీ శర్మ పేరును జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణారెడ్డి ప్రతిపాదించారు. శ్రీ వి. హనుమంతరావు (భోనగిరి) బలపరిచారు. వేరే నామినేషన్లు లేనందున డా॥ శర్మ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

డా॥ శర్మ సూర్యాపేట కాలూకాలో ప్రఖ్యాతికన్న కాంగ్రెస్ వాది, సాంఘిక కార్యకర్త.

పారిశ్రామిక సహకార సంఘాల ఆవశ్యకత

అజంపురా మహిళాపారిశ్రామిక సహకార సంఘ ఉత్పత్తుల ప్రదర్శన

హైదరాబాద్, మే 17

అజంపురా మహిళా పారిశ్రామిక సహకార సంఘాలలో ఉత్పత్తి అయిన వస్తువుల ప్రదర్శనానికి నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం చేస్తూ లఘుపరిశ్రమల మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య పారిశ్రామిక సహకార సంఘాల ఆవశ్యకతను వక్కాణించారు.

అజంపురా బాలికా పాఠశాలలో జరిగిన యీ సభకు నగర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ వి. రాంరెడ్డి [ఎం. ఎల్. ఏ] అధ్యక్షతవహించారు.

మహిళా పారిశ్రామిక సహకార సంఘాలు ప్రోత్సహించదగినవనీ వాటి వల్ల కుటుంబాలకు అదనపు ఆదాయం లభించగలదనీ డా॥ లక్ష్మీనరసయ్య అన్నారు. నిరుద్యోగసమస్యను శాశ్వతంగాపరిష్కరించగల సమర్థవంతమైన వ్యవస్థలు సహకార సంఘాలనికూడా ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి ప్రభుత్వము వంక చేచూస్తూ కూర్చోరాదనీ ప్రజలు స్వయంగా కూడా కృషి చేయాలనీ యన తెలిపారు.

[illegible] భాస్కర్ స్వాగత [illegible] పలికారు. [illegible] గారు.

లండన్‌కు బస్సుసర్వీసు

లోకసభలో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, మే 17

ఢిల్లీనుండి లండన్‌కు బస్సు సర్వీసు నడిపే ప్రతిపాదనపై యేదయినా నిర్ణయంగయికొనేముందు అరూటులో ఉన్న దేశాలన్నింటితోనూ ఒక ఒప్పందానికి రావాల్సిన అవసరం ఉంటుందని నేడు లోకసభలో రవాణావ్యవహారాల మంత్రి శ్రీ రాజబహద్దర్ అన్నారు.

ఇటువంటి బస్సు సర్వీసును నడిపే ఉద్దేశం ప్రభుత్వానికి లేదనీ కొన్ని ప్రయివేటు సంస్థలు మాత్రం నడపడానికి అభిమతం తెలిపాయనీ ఆయన అన్నారు. ఆసంస్థలుఅన్నీ బొంబాయి వేనట, ఒక సంస్థ ఆడ్‌హాక్ స్థాయిని ఒకబస్సును నడిపి చూసిందట. ఆసంస్థ లండన్ నుండి బొంబాయికి 98.10 పౌన్లు, బొంబాయి నుండి లండన్‌కు 100 పౌన్లు ఛార్జిచేసింది.

కాశ్మీర్‌పై భద్రతామండలి వ్యవహరిస్తున్న తీరు

భారత రక్షణ మంత్రి (శ్రీ) మీనన్ విమర్శ

పాకిస్తాన్ దురాక్రమణను ఖాళీచేయించక పోవడం సమితి నిబంధనావళికి వ్యతిరేకం

న్యూఢిల్లీ, మే 17

జమ్మూ కాశ్మీర్‌పై మన సర్వసత్తాక ప్రతిపత్తికి భంగం కలిగే విధంగా భద్రతామండలి ఏతీర్మానాన్ని చేసినా భారతదేశం దానికి కట్టుబడి ఉండబోదని నేడు భారతరక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ ప్రకటించారు.

భద్రతామండలి కాశ్మీర్‌పై మన సార్వభౌమాధికారానికి భంగకారంగా ఏతీర్మానాన్ని ఆమోదించినా లేక ఎట్టి నిర్ణయాన్ని మనపై రుద్దబోయినా దానిని లక్ష్యపెట్టేది లేదని ఇక్కడ వీరు స్పష్టంచేశారు.

కాశ్మీర్ మరియుఐక్యరాజ్యసమితి అను అంశంపై ఒక సమావేశములో ప్రసంగిస్తూ అంతమాత్రాన భారతదేశం భద్రతామండలిని బాయికాట్ చేస్తుందని భావించరాదన్నారు. భద్రతామండలి సమావేశాలకు మనం హాజరవుతాం కాని అది చేసే ఇట్టి తీర్మానంలో భాగస్వామి కాబోము అని వివరించారు భారతరక్షణమంత్రి.

ఇట్టి రకమైన ఏదైన తీర్మానము ఆమోదింపబడితే క్రొత్త పరిస్థితిస్పష్టగలదన్నారు వీరు.

పాకిస్తాన్ దురాక్రమణను ఖాళీ చేయించడాన్ని భద్రతామండలి నిరంతరం వాయిదా వేస్తూ సమితి నిబంధనలకు వ్యతిరేకముగా నడుస్తున్నదని మళ్ళీ ఇదే విధముగా భద్రతామండలి వ్యవహరించదలుస్తే కాశ్మీర్ సమస్య మూల అంశమైన పాకిస్తాన్ దురాక్రమణగూర్చి దాని అభిప్రాయాన్ని ప్రకటించవలసిందిగా కోరడం జరుగుతుందని భారతదేశము తనకుతానుగా యుద్ధానికి దిగకున్నా యుద్ధవిరమణ ప్రేరేపిని పాకిస్తాన్ దురాక్రమణకు పూనుకుంటే దాడి దారుల భారత సైనిక దళాలదే వెనక్కు నెట్టబడగలరన్నారు శ్రీ మీనన్.

2 లక్షల బేళ్ళ సూడాన్ ప్రత్తి

కొనడానికి ఇండియా సంసిద్ధత

న్యూఢిల్లీ, మే 17

సూడాన్ భారత దేశమునుండి వస్త్రాలగాని, ఇతర సరుకులనుగాని తీసుకునే పక్షములో భారత దేశము సూడాన్ నుండి 2 లక్షల బేళ్ళ ప్రత్తిని కొనగలదు.

భారత వాణిజ్య పరిశ్రమల మంత్రాంగ ప్రత్యేక కార్యదర్శి డి. ఎస్. జోషి సూడాన్ అధికారులకు ఈవిషయాన్ని తెలియ చేశారు.

యు. ఎస్. విమాన ప్రమాదం

వైరోబి, మే 17

అమెరికన్ విమానదళ హెర్క్యులెస్ విమానము నగాంగ్‌కొండలలో కూలిపోయింది. ఇదికాలి పూర్తిగా ధ్వంసమైందని ఇందలి వైమానిక సిబ్బంది పదిహేనుమంది చనిపోయారని తెలుస్తున్నది.

తూర్పుఆఫ్రికాలోగల ఈ విమానము మెర్క్యుర్రీ క్యాప్సెల్‌ను కనుగొనే కార్యక్రమములో నిమగ్నమై ఉండెను.

శాసన మండలికి 31 స్థానాల భర్తీ

ఉపాధ్యాయ - పట్టభద్రుల, స్థానిక సంస్థల నియోజకవర్గాలనుండి

హైదరాబాద్, మే 17

ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి 8 మంది ప్రతినిధుల్ని ఎన్నుకోవడానికి ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల నియోజకవర్గాలు జులై 8వ తేదీన స్థానిక సంస్థల నియోజకవర్గము 11 మంది ప్రతినిధుల ఎన్నుకోవడానికి జూన్ 15వ తేదీన శాసనసభ నియోజకవర్గము 8మంది ఎన్నుకోడానికి జూన్ 25వ తేదీన పోలింగ్‌లో పాల్గొంటవి. మరోనలుగురు నామినేట్ చేయబడుతారు.

ఈ విధముగా శాసనమండలికి 27 గురు ప్రతినిధులు ఎన్నుకోబడగా మరో నలుగురు నామినేట్ చేయబడుతారు.

అసెంబ్లీ నియోజకవర్గము నుండి నామినేషన్‌లకై తుది తేదీ జూన్ 8, స్క్రూటిని జూన్ 11న, పోలింగ్ జూన్ 25వ తేదీన జరుగుతుంది. అసెంబ్లీ నియోజక వర్గంనుండి 8మంది ఎన్నుకోబడుతారు. స్థానిక సంస్థల నియోజకవర్గము శ్రీశాకుళంనుండి ఇద్దరు, విశాఖపట్నంనుండి ఇద్దరు, నిజామాబాదు, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండలనుండి ఒక్కొక్కరి చొప్పున ప్రతినిధులు ఎన్నుకోబడుతారు. కృష్ణ కడప జిల్లాలనుండి ఉపఎన్నికలు జరుగుతవి. ఈ విధముగా మొత్తం 11 మంది స్థానిక సంస్థల నియోజకవర్గమునుండి ఎన్నుకోబడుతారు. నామినేషన్‌లకు తుదిరోజు మే21, స్క్రూటిని మే 23, ఉపసంహరణలు మే26, పోలింగ్ జూన్ 15.

పట్టభద్రుల నియోజకవర్గము ముగ్గురు ప్రతినిధుల ఉత్తర సర్కార్లు, మధ్యసర్కార్లు, దక్షిణ సర్కార్ల నుండి ఇదే విధముగా ఉపాధ్యాయ నియోజకవర్గము ఉత్తర సర్కార్లు, మధ్య సర్కార్లు కృష్ణా గుంటూరు జిల్లాలనుండి ఒకొక్కరు తెలంగాణా తూర్పు ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి ఒకరు ఎన్నుకోబడతారు.

బాలికకడుపులో లేసులు, రిబ్బన్లు

లండన్, మే 17

118 నల్లని బూట్ల లేసులు, 8 పాయిలాపాలు, 20 రిబ్బన్లు మరికొన్ని గుర్తుపట్టని ఇతర వస్తువులు ఆరు సంవత్సరాల బాలిక కడుపులో లభించినవి.

మతి స్థిమితము లేని పిల్ల అయివండుట ఈ వస్తువులన్నిటిని ఈ బాలిక తిన్నది. దీనిపై వైద్యులు శస్త్రచికిత్స చేయవలసి వచ్చింది.

నెహ్రూ ప్రతిపాదనపై చైనా పత్రికల వ్యాఖ్య

యుద్ధానికి సన్నద్ధమవుతున్నాడని

పెకింగ్, మే 17

పెకింగ్‌నుండి వెలువడే ఎడు ఉదయము వార్తాపత్రికలు నేడు గత సోమవారము ప్రధాని నెహ్రూ ఇండియా-చైనా వివాద పరిష్కారానికయి చేసిన ప్రతిపాదనపై నవచైనా వార్తాసంస్థ వ్యాఖ్యను ప్రచురించాయి.

ప్రధాని నెహ్రూచేసిన ప్రతిపాదనవల్ల లడాఖ్ ప్రాంతములో ఇంతకాలముగా చైనా ఆధీనములోగల విశాల భూభాగమునుండి చైనా ఉపసంహరించుకొనవలసి వస్తుందని ప్రధాని నెహ్రూ ఏమో మక్ మోహన్ రేఖకు దక్షిణానగల చైనా భూభాగాల భారతదళాలు ఆక్రమించి ఉన్నా వాటిని ఖాళీచేయ నిరాకరించాడని ఈ వార్తా సంస్థ వ్యాఖ్యానించింది.

చైనా పీపుల్స్ డైలీ ప్రధాని నెహ్రూ చైనాతో యుద్ధానికయి సిద్ధమవుతున్నాడని ప్రకటించింది.

శ్రీ గురుప్రసాద్

హైదరాబాద్, మే 17

స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గురుప్రసాద్ రిటైరవ్వడానికి రాష్ట్రప్రభుత్వంచే అనుమతింపబడినారు. జులై ఆఖరుకు వీరు తమ ఉద్యోగాన్ని వాలిస్తారు. అప్పటివరకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ యు. కె. నుండి తిరిగివస్తారు.

మంత్రిణికి స్పీకర్ మందలింపు

న్యూఢిల్లీ, మే 17

పార్లమెంటు సంప్రదాయానికి అమర్యాదకరములా ప్రవర్తించినందుకు నేడు లోకసభలో స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ ఆరోగ్యమంత్రి డా॥ సుశీలానయ్యర్‌ను మందలించాడు.

డా॥ సుశీలానయ్యర్ ప్రతిపాదించాల్సిన ఒక తీర్మానాన్ని ఆరోగ్య ఉపమంత్రి డా॥ డి.ఎస్. రాజు చదువుట కారంభించగా ఒక కమ్యూనిస్టు సభ్యుడు వ్యతిరేకత తెలిపాడు.

మంత్రి సభలోనుండగా ఆయన పక్షాన మరో మంత్రి మాట్లాడుట సభకు అమర్యాదకరమని స్పీకర్ మందలించగానే డా॥సుశీలానయ్యర్ వెంటనే తన తీర్మానాన్ని ప్రతిపాదించింది.

బొంబాయి హోటళ్ళ నిరవధిక సమ్మె

నగరంలోని రెస్టోరెంటులు, భోజనశాలలు 9 వేలకు పైగా మూతపడ్డ వైనం

బొంబాయి, మే 17

బొంబాయి హోటల్ కార్మికులు నిన్న లాంఛనప్రాయంగా సమ్మె జరిపి దుశ్చర్యలకు దిగినపుడు పోలీసు ఉదాసీనంగా యుండిందను నెపంతోహోటల్ యజమానులు నిరసనగా నేడు నిరవధిక సమ్మె నారంభించారు.

హోటల్ యజమానుల సమ్మెతో నగరంలోని రెస్టోరెంటులు, భోజనశాలలు 9 వేలకుపైగా మూతపడినవి.

నిరవధిక సమ్మె నారంభించాల్సిందిగా మహారాష్ట్ర హోటళ్ల సమాఖ్య గత రాత్రి పిలుపునిచ్చింది. పిలుపు నందుకుని అన్ని హోటళ్ళు, భోజనశాలలు నేడు మూయబడినవి. రెండు రైల్వేస్టేషన్‌లలోనిహోటళ్ళుమాత్రం తెరవియుండగా అందు రద్దీ పెరిగింది బుధవారం హోటల్ పనివారలు ఒక్కరోజు సమ్మె సందర్భంగా జరిగినకిరాతక చర్యలను, హోటల్ యజమానుల నిరవధికసమ్మెను హోటల్ మజ్‌దూర్ సభ విమర్శించింది. ఈ మజ్‌దూర్ సభకుకమ్యూనిస్టులనాయకత్వముఉంది

బుధవారం సమ్మెకు పిలుపునిచ్చిన బొంబాయి కార్మిక సంఘాధ్యక్షుడు జార్జి ఫెర్నాండెస్ నేడొక పత్రికా ప్రకటనదేస్తూ హోటల్ యజమానులు నిరవధిక సమ్మె నారంభించి కార్మికులకు అన్నం లేకుండా చేయదలచారనీ వర్ణించు, ప్రభుత్వం యీ విషయంలో జోక్యం కలిగించుకోవాలని కోరారు.

నిరవధికసమ్మె కొనసాగినచో ప్రభుత్వం అనుమతినిచ్చిన తన సంఘంఅన్ని హోటళ్లను, నిర్వహించుటకు సిద్ధంగా నున్నదని జార్జిఫెర్నాండెస్ తెలిపాడు.

ఢిల్లీ-మద్రాసు స్పెషల్ రైలు

బొంబాయి, మే 17

సెలవులకు వెళ్ళేవారివలన రైళ్లల్లో రద్దీని తొలగించడానికై మే 18 న ఒక ప్రత్యేక రైలు ఢిల్లీ నుండి మద్రాసుకు నడుపబడుతున్నది. ఈ రైలు 20 వ తేదీ ఉదయం 11 గంటలకు మద్రాసు చేరుతుంది. ఈ రైలుకు డైనింగ్ కార్ ఉండదు. ఫస్టుక్లాస్‌లో 40 బెర్తులవరకు, మూడో క్లాసు నిదురబోగీల్లో 100 బెర్తుల వరకు రిజర్వేషన్ ఉంటుంది. ఈప్రత్యేక రైలుకు ఎక్స్‌ప్రెస్ ఛార్జీలే ఉంటాయి

ఢిల్లీలోని బ్రిటిష్ హైకమీషనుకు కొందిక శాస్త్రీయ సలహాదారు

డా॥ హెచ్. ఆర్. అంబ్లర్ మే 31 న మద్రాసునుండి సాయంత్రం విమానములో హైదరాబాద్‌వచ్చి జూన్ 2 సాయంత్రం ఢిల్లీవెళ్ళుతారు.

ఉజ్జయినీ కాళిదాస సమారోహము

ఈ సంవత్సరం ఆంధ్ర ప్రదేశ్ నుండి నాటక బృందాన్ని పంపుటకు నిర్ణయం

హైదరాబాదు, మే 17

మధ్యప్రదేశ్ కళా అకాడమీ ప్రతి సంవత్సరం నవంబర్ మాసమున ఉజ్జయినిలో కాళిదాస సమారోహమును నిర్వహిస్తుంది. గత సంవత్సరం జరిగిన సమారోహోత్సవంలో విజయనగరము గీత, నృత్యకళాశాల కాళిదాస శకుంతలాన్ని నృత్య నాటక రూపంలోప్రదర్శించి "కనకకలశము" (ట్రాఫీ)ను గెలుచుకున్నది. ఈ సంవత్సరంకూడ కాళిదాస సమారోహానికి ఆంధ్రప్రదేశ్ నుండి నాటక బృందాన్ని పంపుటకు తలపెట్టబడింది. కాళిదాస విరచిత సంస్కృత నాటకాన్నొకదానిని నాటక రూపంలోనో లేక నృత్యనాటక రూపంలోనో ప్రదర్శించుటకు నిర్ణయమైంది.

ఆంధ్రప్రదేశ్‌లోని నాటక సంస్థలు కాళిదాస సమారోహములో పాల్గొనదలచినచో తమ్మే నాటకాన్ని ఎట్టు ప్రదర్శించదలచినది, తమకు కావలసిన సహాయ సలహాలను తెలుపుతు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీకి వ్రాయాలని అకాడమీ గౌరవ సహాయకార్యదర్శి శ్రీ ఎమ్. ఆనందం ఒక పత్రికా ప్రకటన చేశారు.

పండుగల సందర్భంగా రాజధానిలో ప్రేలుడు ప్రమాదాలు

ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేయుటకే ఉద్దేశించబడినవని హోంమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 17

ఢిల్లీలోబాంబులుప్రేలినప్రాంతాలు, సందర్భాలనుబట్టిచూస్తే వాటివెనక విదేశీ కుట్రయున్నట్లు అనుమానము కలుగుతుందని, అయినా పరిశోధనలు సమగ్రంగాజరిపేవరకు గట్టినిర్ణయంచేయుట సాధ్యపడదని, పరిశోధనలకు యితర రాష్ట్రాల పోలీస్ ప్రధానాధికారులను ఆహ్వానించ తలపెట్టానని హోంమంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి నేడు లోకసభలో తెలిపారు.

మే 14, 15 తేదీలందు ఢిల్లీలో జరిగిన రెండు బాంబు ప్రేలుడు సంఘటనలపై శ్రీశాస్త్రి లోకసభలో ఒక ప్రకటనచేస్తూ కాంగ్రెస్, ప్రతిపక్ష సభ్యులు 18గురు సభలో ప్రవేశపెట్టిన నోటీసువల్ల యీమధ్య జరిగినబాంబు ప్రేలుడులపట్ల సభ్యులు యెంత ఆందోళనపడుచున్నారో విదితమైందని అన్నారు.

రాజధానిలో సాధారణంగాపండుగలసందర్భంలో ప్రేలుడులు సంభవించినవి మసీదులందుకూడ మే 15 నాటి వలె ప్రేలుడులు జరిగినవి. ఇట్టి క్రియలకు పూనినవారుప్రభుత్వానికిఅప్రతిష్ఠ వాపాదించుటకు తలపెట్టినట్లుతోచుచున్నదని శ్రీ శాస్త్రి అన్నారు.

"ప్రేలుడులు జరిగిన తీరునుబట్టి చూస్తే కారకులెవరో తెలుసుకొనుట కష్టసాధ్యమే అయినా పోలీస్ ప్రయత్నాలుసాగిస్తున్నది. ఈమధ్యప్రేలుడు కారణాలనరసి అపరాధులను పట్టుకొనేందుకు ఒక ప్రత్యేక అధికారి కూడ నియమింపబడ్డాడు" అని ఆయన చెప్పారు.

రాజధానిలో జరిగిన కొన్ని గొప్ప సంఘటనల విషయంలో ప్రేలుడులకు కారకులెవరో పాలకవర్గం తెలుసుకోలేకపోయిందని హోంమంత్రి అంగీకరించారు. కాని పోలీసు దుండగులకు వ్యతిరేకంగా చర్యతీసుకోలేకపోయిందనుట సరికాదని గత రెండుమూడేండ్ల లోపలువురి నరెస్టుచేసికొందరిని శిక్షించుటకూడ జరిగిందని ఆయనతెలిపారు.

మే 14వ గాజులు వ్యాపారులున్న చోట ప్రేలుడు పదార్థముంచబడియున్నందున అది ప్రేలి మొత్తం 10 మంది గాయపడ్డారని, పోలీసు పరిశోధన జరుపుచున్నదని మంత్రి చెప్పారు.

గత 5 సంవత్సరాలనుండి జరుగుచున్న ప్రేలుడు ప్రమాదాలను వివరిస్తూ చాలావరకు యివన్నీ స్వల్పమైనవేనని, ఆరు 5 మాత్రము తీవ్రమైనవని, 1956 ఆగస్టులో జరిగిన రెండు ప్రమాదాల వల్ల చాలామంది గాయపడ్డారని శ్రీ లాల్ బహద్దుర్ చెప్పారు. 1957నుండి 5లంతల పొండ్ల వివిధ రకాల ప్రేలుడు పదార్థాలమైనెన్సులేనివారినుండి పోలీసు వశపరచుకుందని కూడా ఆయన వెల్లడించారు.

రాజకీయాల కతీతంగా పంచాయతీల నిర్వహణ

రాజకీయపక్షాలే పూనుకొని ప్రభుత్వానికి సూచన లివ్వాలని కేంద్ర ఉపమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 17

పంచాయత్ ఎన్నికలు రాజకీయాలకు అతీతంగా జరిగేట్లు చూడవలసిన బాధ్యత రాజకీయ పక్షాలదేనని నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ సమాజాభివృద్ధిశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి.ఎస్. మూర్తి అన్నారు

ఈ విషయంలో ప్రభుత్వమేమి చర్యలు తీసుకోజాలదని శ్రీ మూర్తి తెలిపారు. ప్రభుత్వం ఎలా చేయాలో సూచించ వలసినది రాజకీయ పక్షాలే నని కూడా ఆయన అన్నారు.

గ్రామ పంచాయతులకు రాజకీయ పార్టీల కెడర ఉండకుండా చూడడానికి పూనుకోవాల్సిందిగా సమాజాభివృద్ధిశాఖ యీవరకే అన్ని ప్రధాన రాజకీయ పక్షాలకు వ్రాసిందనీ యీ విషయంలోఒక ఉన్నతాధికారబృందం ఏర్పాటు కాగలదని మంత్రి శ్రీ ఎస్. కె. దే లోకసభలోప్రకటన చేసిఉన్నారనీ ఉపమంత్రి శ్రీ బి.ఎస్. మూర్తి అన్నారు.

అమెరికానుండి ప్రత్తి దిగుమతి

ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, మే 17

భారతదేశానికి 1.9 లక్షల బేళ్ళ అమెరికా పొడుగు పింజాప్రత్తి సరఫరాకు నేడు ఇచ్చట ఒప్పందంపై సంతకాలు జరిగాయి. యునైటెడ్ స్టేట్సు సరఫరాచేసే ఈ ప్రత్తి విలువ 23.2 మిలియన్ డాలర్లు (రు. 184 కోట్లు) ఉంటుంది.

జులైలో హైదరాబాదుకు రాష్ట్రపతి రాక

హైదరాబాద్, మే 17

భారత మాతనరాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్ జులై నెలలో హైదరాబాద్ రాగలరని అనధికారికంగా తెలుస్తున్నది

ఉక్కుఉత్పత్తిలక్ష్యాల సాధన

బహుళః ఒకటి రెండేళ్లు ఆలస్యం కావచ్చని మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం

న్యూఢిల్లీ, మే 17

మూడవ ప్రణాళిక యొక్క ఉక్కుఉత్పత్తిలక్ష్య సాధనకు ఒకటి రెండు సంవత్సరాలు ఆలస్యం కావచ్చని, బొకారో ఉక్కు కర్మాగారం అమెరికా సహాయంతో గాని లేక ఇతర విధాలగాని నిర్మింపబడగలదని నేడు లోకసభలో ఉక్కు మరియు భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తెలిపారు.

పబ్లిక్ విభాగంలో ప్రస్తుతం గల మూడు ఉక్కు ఫ్యాక్టరీల విస్తరణ బొకారోలో నాల్గవ కర్మాగారనిర్మాణంవల్ల మూడవ ప్రణాళికా కాలములో పది మిలియన్ టన్నుల లక్ష్యాన్ని సాధించవలసి ఉన్నది.

తమ మంత్రాంగపు బడ్జెట్ పద్దులపై నేడు లోకసభలో జరిగినచర్చకు శ్రీ సి. సుబ్రహ్మణ్యం సమాధాన మిస్తూ వీలుంటే అమెరికా సహాయముతో బొకారో ఉక్కు కర్మాగారం నిర్మింపబడుతుందని, అమెరికా సహాయము దొరకకున్నా ఈ ప్రాజెక్టు నిర్మాణం ఆగదని తనవిషయమై సందేహం అవసరంలేదన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో దుక్కు ఇనుము ఫ్యాక్టరీ

హైదరాబాద్, మే 17

కేంద్ర ఉక్కు గనులు ఇంధన మంత్రాంగం నియమించినవిపుణులకమిటీని ధూవన్ వాయకత్వంలో గత వారం హైదరాబాద్‌కువచ్చి ఆంధ్రప్రదేశ్‌లో దుక్క ఇనుము ఫ్యాక్టరీ స్థాపన అవకాశాల వాణిజ్య దృష్ట్యా పరిశీలించి వెళ్లింది.

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ భాగాలలో ఇనుపరాయి నిల్వలున్నాయి.

కార్యాలయం మార్పు

హైదరాబాద్, మే 17

హైదరాబాదు హిమాయత్‌నగర్ 8-6-200 అరుణోదయలో ఉన్నపబ్లిక్ హెల్తుఇంజినీర్ కార్యాలయాన్ని కాపాన్, ఎ.సి. గార్డ్స్, సైఫాబాద్, హైదరాబాదు-4 కు మార్చారు.



మే 18 శుక్ర, 19 శని, 20 ఆదివారములు

ఉ॥ 10-30 గం॥

ప్రత్యేక ఆటలు:

"దాసి"

తా: ఎన్. టి. రామారావు, లక్ష్మీరాజ్యం.

సుభాష్ టాకీస్

ముషీరాబాద్

శుభకృత్ సం॥ వైశాఖ శు॥ చతుర్దశి రా 7-27 స్వాతి ప 8-59 రా వ 9-58 మొ: 11-24 వరకు (శాలివాహన శకము: 28 2-1884) 18-5-1962 శుక్రవారము

"అట్లకాకయని ప్రియంబుమై విడ్కొని జాజలియును జనియె రాజవర్య యివా పరములనెసక మెసంగ సౌఖ్యము తులాధారుఁడును సమున్న తత్వమొందె."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

18 మే 1962

శుక్ర వారము

పరిపాలనలో అవినీతి

పరిపాలనలో అవినీతిని గూర్చి మన దేశీయులలో కొంత కాలమునుండి అలజడి దినదినము పెరుగుచున్నది. మన దేశమునకు స్వతంత్రము వచ్చిన తరువాత ఈ అవినీతి పెరుగుదల చాలముఖ్యమైన సమస్యగా పరిణమించినది. స్వాతంత్ర్యానికి పూర్వము అన్నిరంగాలలోను అవకాశములు తక్కువగా నుండెను. అప్పుడు అవినీతి ప్రస్ఫుటమై కన్పించలేదు. కాని స్వాతంత్ర్యప్రాప్తి తర్వాత అవకాశాలు పెరిగి అవినీతి అధికముగా గోచరించుచున్నది. ఏమైనప్పటికిని దేశాభివృద్ధి దృష్ట్యా ఈ అవినీతిని సంపూర్ణముగా నివారించవలసిన అవసరము గలదు.

అవినీతిని గూర్చిన చర్చలు ప్రజలలోనేగాక, ప్రతిపక్షాలలోనేగాక కాంగ్రెసులోని బాధ్యతాయుతమైన వర్గాలలో గూడ జరుగుచున్నవి. అందుచేత అవినీతి పెరుగుదల నిర్వివాదాస్పదమైనది. కేవలము ప్రభుత్వ వర్గాలలోనేగాక ప్రైవేట్ వర్గాలలోగూడ అవినీతి కన్పించుచున్నది. అంతేగాక మరికొంత సూక్ష్మముగా పరిశీలించినచో అవినీతి మనసాంఘిక, రాజకీయ, ఆర్థిక వ్యవస్థలలో ఏ యొక దానికి మాత్రమే పరిమితమై యున్నదని చెప్పుటకు వీలులేదు. అనగా అన్నిరంగాలలోను అవినీతిగోచరించుచున్నదన్నమాట. అందుచేత ఈ విషయమై చాల తీవ్రముగా ఆలోచించి సమగ్రమైన పరిశీలన గావించి నివారణోపాయాల నన్నింటిని అన్వేషించి అమలు చేయవలసియుండును. ఈ జాడ్యము ముదిరినచో తీవ్ర పరిణామాలు ఉత్పన్నము కాగలవు. కావున సకాలములో సరియైన చర్యను తీసికొనవలసి యుండును. ఈ సత్యమును బాధ్యత గలవారు గుర్తించుట ముదావహము.

ఈ వారము యీవిషయమై బాధ్యతగల వ్యక్తుల ప్రకటనలు కొన్ని జరిగినవి. ఈప్రకటనలలో అన్నిటికన్న ముఖ్యమైనది పన్నెండు సంవత్సరాలకు పైగా మనదేశములోని ఉన్నతోన్నతమైన పదవిని నిర్వహించి అధికార విరమణ గావించిన రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ది. రాజేంద్రబాబు వంటి మహావ్యక్తి దేశములో దినదినము పెరుగుచున్న అవినీతిని గూర్చి ఖేదమును ప్రకటించుట గమనించదగిన విషయము. అంతేగాక ఈసమస్యయొక్క తీవ్ర రూపముగూడ ఇందువలన వెల్లడియగుచున్నది. అవినీతి నిర్మూలనకు కంకణబద్ధులు కావలెనని రాజేంద్రబాబు ప్రజలను హెచ్చరించినారు. నాలుగు రోజుల క్రింద జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశములో గూడ యీ సమస్యపై చర్చ జరిగినది. పరిపాలనలో అవినీతి నిర్మూలననుగూర్చి ఆలోచించి తగు సూచనలు గావించుటకు ఒక సంఘమును నియమించవలెననిగూడ ఈ సందర్భమున నిర్ణయించబడినది. స్వయముగా ప్రధానమంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూ యీ సమావేశములో యీ సమస్యనుగూర్చి ప్రస్తావించియుండిరి. తమకు యీ అవినీతి పెరుగుదల చాల ఆవేదన కలిగించుచున్నదని ప్రభుత్వము యీ విషయమై చేయగలిగిన దంతయు తప్పక చేసి తీరుననియు, ఇందుకొరకు పార్లమెంటు, శాసనసభ సభ్యులు సంపూర్ణముగా సహకరించవలెననియు ప్రధానమంత్రి ఉద్ఘాటించినారు. ఈ విధముగా అవినీతి ఈనాడు యెంత తీవ్రతరమైన సమస్యగానున్నదో మనకు వెల్లడియగుచున్నది.

పరిపాలనలో అవినీతి ఇతర రంగాలలోని అవినీతికి ప్రోత్సాహ కారణమైయున్నది. అందుచేత పరిపాలనలోని అవినీతిని తొలగించుట ప్రప్రథమ కర్తవ్యమై యున్నది. ఆర్థిక, సాంఘిక రంగాలలోని అనేక క్లిష్టసమస్యలకు ఈ అవినీతి కారణ భూతమై యున్నది. దేశాభివృద్ధికి యీఅవినీతిగొడ్డలి పెట్టుగానున్నది. మనదేశములో అవినీతి నిర్మూలనశాఖలు మొదలైనవి పనిజేయుచున్నవి. ఇందుకు ప్రత్యేకమైన పోలీసు సిబ్బందికూడ నియమించబడియున్నది. అవినీతి నిర్మూలనకు సంబంధించిన కొన్ని చట్టాలు గూడనున్నవి. ఇన్ని యున్నప్పటికిని అవినీతి తగ్గకపోవుటయే గాక హెచ్చినది. ఇది అత్యంత సంతాపకరమైన సంగతి. అసలు లోపము ఎచ్చటనున్నది? అను ప్రశ్నకు సమాధానము మనము ఆలోచించవలసి యుండును. అక్కడక్కడ యెవరో కొందరి మీద కొన్ని కేసులు పెట్టుటవలన ప్రయోజనములేదు. అసలు ఈ రోగమునకు కారణమేమియో తెలిసికొని సరియైనచికిత్స చేయవలసియుండును. పరిశీలించి చూడగా మనలో ఇంకను జాతీయశీలము రూపొందలేదని తోచుచున్నది. వ్యక్తులు జాత్యభ్యుదయమును ప్రధానముగా భావించి అన్నిరంగాలలోను తమకర్తవ్యమును సరిగా నిర్వహించినచో యీసమస్య చాల వరకు పరిష్కారము కాగలదని చెప్పవచ్చును. మొత్తము మీద అవినీతినిగూర్చి పూర్తి పరిశీలన జరిగి దాని నిర్మూలనకు కావలసిన కట్టుబాట్లన్నింటిని సాధ్యమైనంత త్వరగా చేయవలసియుండును. లేకపోయినచో మనదేశ భవిష్యత్తు అంధకారబంధురము కాగలదు.

—....

ఉజ్బెకిస్తాన్‌లో భూసారాభివృద్ధి కృషి

తాష్కెంట్, మే 17

ఉజ్బెకిస్తాన్ రాజధాని తాష్కెంటులో "యువెస్కో" తరపున భూసారాభివృద్ధి విషయములో శిక్షణా తరగతులు నడుపబడుతున్నాయి. ఐక్యఅరబ్ రిపబ్లిక్, లెబనాన్, టర్కీ, టునీషియా, ఇరాన్, భారతదేశం, ఇజ్రాయిల్, సిరియా మొదలైన దేశాల ప్రవీణులు ఇక్కడ శిక్షణను పొందుతున్నారు.

శ్రీ సంజీవరెడ్డికి 'అన్న' ఆశీస్సులు

50 వ జన్మదినోత్సవ సందర్భంగా పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రకటన

హైద్రాబాదు, మే 17

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ నీలం సంజీవరెడ్డి 50 వ జన్మదినోత్సవ సందర్భంగా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఈ దిగువ విధంగా ప్రకటిస్తున్నారు:

"మన ముఖ్యమంత్రి, అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ప్రియతమ ప్రజానాయకుడు శ్రీనీలం సంజీవరెడ్డిగారు పుట్టిన తేది 19 మే. ఆంధ్రులు మిక్కిలిగా ఆనందించే పండుగరోజు. ఈయన విద్యార్థిదశ నుండి జాతీయభావములుకలిగి, సామ్యవాద ప్రభావంగల యువజన బృందమునకు నాయకుడై అనంతపూర్ జిల్లా రాజకీయ రంగమున ప్రవేశించి; త్యాగమూర్తి శ్రీ కల్లూరి సుబ్బారావుగారి ఆడుగుజాడలలో రాష్ట్రీయ రాజకీయ రంగమున అడుగిడి; నాటి ఆంధ్రీ కాంగ్రెసు అధ్యక్షుడు కీ॥శే॥ డాక్టరు పట్టాభి సీతారామయ్య పంతులుగారి ఆశీర్వచనములకుపాత్రుడై భావి రాయలసీమ నాయకుడుగా గుర్తించబడి ఆంధ్రీ కాంగ్రెసు కార్యదర్శిగా తన విద్యుక్త ధర్మములను శ్రద్ధాభక్తులతో నిర్వహించుచు మదరాసు రాష్ట్రీ ప్రభుత్వ మంత్రిగా వ్యవహరించుచు ఆంధ్రీప్రజల ప్రేమకు పాత్రుడాయెను. నాటి కాంగ్రెసు రాజకీయ క్లిష్టపరిస్థితులలో మిత్రుల కోరికపై మంత్రి పదవికి రాజీనామా యిచ్చుట, ఆంధ్రీరాష్ట్రీ కాంగ్రెసు అధ్యక్షుడై త్యాగధనుడని కీర్తింపబడుట అందరెరిగినదే. తన సహచరులగు శ్రీ కళ్ళ వెంకటరావు శ్రీ గోపాలరెడ్డి, శ్రీ చంద్రమౌళి, శ్రీ పళ్ళంరాజు, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగార్ల సహచర్యంలో తాను పెరిగి, వారిని పెంచి, పరస్పరం ఒకరి కొకరు తోడ్పడుచు దేశసేవను పరాకాష్ఠతోచేస్తూ, ఆంధ్రకేసరి ప్రకాశం పంతులుగారి ప్రేమకుపాత్రుడై వారి వారసుడుగా, వారిచే గుర్తింపబడి, ఆంధ్రీ ప్రభుత్వ ఉపముఖ్యమంత్రిగా తన శక్తిసామర్థ్యములకు, పరిపాలనా దక్షతను ఋజువు చేసుకొని, శ్రీ ప్రకాశంపంతులుగారి ఆశీర్వచనములతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాయకుడై ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రేమను చూరగొన్న ప్రజానాయకుడుగా ప్రసిద్ధిగాంచెను.

దక్షిణాపథమున శ్రీ వాడార్. శ్రీ నిజలింగప్ప ప్రభృతుల అంతరంగిక మిత్రుడై; ఉత్తర దక్షిణాలకు సేతువుగా అఖిల భారత నాయకుడు పండిత జవహర్‌లాల్‌గారిచే గుర్తింపబడి, వారి ఆశీర్వచనములనందుకుని అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులుగా యేకగ్రీవముగ యెన్నుకొనబడిరి.

కాంగ్రెసు అధ్యక్షుడుగా, విధి విశ్రాంతము లేకుండా ఆసేతు హిమాచలం పర్యటించి కాంగ్రెసును పెంచి, తాను పెరిగి, గత యెన్నికలలో కాంగ్రెసు విజయయాత్రికు కర్ణధారుడని ప్రశంసల నందుకొనెను.

నేడు ప్రజల కోర్కె ననుసరించి, అఖిలభారత ప్రధానసేనానాయకుని ఆదేశమును తలదాల్చి తిరిగి మనకు ముఖ్యమంత్రియై, విశాల దృక్పథముతో ఆంధ్రీప్రదేశ్ కాంగ్రెసు వాదులనెల్ల ఒక్కత్రాటిపై నడిపి, ఆంధ్రీప్రతిష్ఠ యినుమడింపజేయుచు, సుస్థిరమైన శక్తిసమన్వితమైన, న్యాయదృక్పథంగల ప్రభుత్వమును సాగించ దృఢదీక్ష వహించుట మిగుల ప్రశంసనీయము.

1937 నుండి కాంగ్రెసు రంగంలో వారికిచాల సన్నిహిత సహచరుడుగా వుండి వారిచే "అన్నా"యని మిగుల ప్రేమచే సంబోధించబడుచున్న నేను వారిని యీ 50వ పుట్టినరోజు పండుగకు ఆశీర్వదించుచున్నాను. ఇట్టి పుట్టినరోజు పండుగలు లెక్కకుమిక్కిలి వారు చేసుకుని దేశ సౌభాగ్యమును పెంచి అఖిలభారత ప్రశస్తి నొందుదురు గాకయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు వాదులందరి తరపున కోరుకొనుచు వారిని అభినందించు చున్నాను. పరాత్పరుడు నిరంతరంవారిని ఆశీర్వదించు చుండునుగాక.

వచ్చే 1963 మే 19 తేది వారి పుట్టినరోజు పండుగకు, వారి విద్యార్థి దశనుండి నేటి వరకు వారి జీవిత విశేషములను గూర్చి, గుణగణములను గూర్చికార్యకౌశలమును గూర్చి ఆంధ్ర, ఆంగ్ల భాషలలో సమగ్రమైన సావనీరును ప్రచురించుట అత్యవసరమని భావించుచు ఆంధ్రప్రదేశ్ అందులకు పూనిక వహించ వలసినదిగా ప్రార్థించుచున్నాను".

జఫరుల్లాఖాన్

కైరాన్, మే 17

సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షతకు పాకిస్తాన్ ప్రతినిధి జఫరుల్లాఖాన్ అభ్యర్థిత్వాన్ని ఐలవరచ అంబ్ లీగ్ నిర్ణయించింది.

సౌవన్నఫౌమా కమ్యూనిస్టులకు ఉపయోగపడరాదు

లావోస్ ప్రధాని బోనోం అభిప్రాయం

తైపే, మే 17

తటస్థవాద నాయకుడు ప్రిన్స్ సౌవన్నఫౌమా కమ్యూనిస్టులప్రయోజనాలకు వినియోగపడకుండా ఉండే గ్యారంటీ ఇచ్చేట్లయితే మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటునుగూర్చి తాను చర్చలు జరుపడానికి సిద్ధమేనని లావోస్ ప్రధాని ప్రిన్స్ బోనోం యిక్కడ సూచించాడు.

మొన్న రాత్రి యిక్కడ ప్రిన్స్ బోనోం గౌరవార్థం విందు జరుపబడింది. సౌవన్నఫౌమా కమ్యూనిస్టులకు ప్రయోజనకరంగా పనిచేయకపోయేట్లయితే రక్షణ, దేశీయాంగ శాఖలు తటస్థ వర్గానికి ఇవ్వడానికి తాను సిద్ధమేనని కూడా ఆతడన్నాడు.

నాలుగుదినాల తైవాన్ పర్యటన ముగించుకొని బోనోం నేడు వెళ్ళిపోయాడు.

లావోస్ తీవ్రత సడలింపునకు కృషి

రష్యా, బ్రిటన్ ప్రతినిధులతో భారత విదేశాంగ శాఖ చర్చలు

న్యూఢిల్లీ, మే 17

లావోస్‌లో యిటీవలి పరిస్థితి వల్ల ఏర్పడినతీవ్రతను సడలించే విషయమై భారత ప్రభుత్వము ఆలోచిస్తున్నది. లావోస్ అంతర్జాతీయ పర్యవేక్షక సంఘంలో ఇండియా సభ్యదేశం. మిగిలిన సభ్యదేశాలు కెనడా, పోలెండులు.

మొన్న రష్యా రాయబారి జెనిడిక్టోవ్ భారత ప్రభుత్వ కామన్వెల్తు వ్యవహారాల కార్యదర్శిని కలిశాడు. లావోసులో యుద్ధ విరమణ సాధించడాన్ని గూర్చి తటస్థ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడాన్ని గూర్చి వారు చర్చించారని భావించబడుతున్నది.

లావోస్ అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం సహాధ్యక్ష రాజ్యాల్లో రష్యా ఒకటి. రెండో రాజ్యం బ్రిటన్.

బ్రిటిష్ హైకమిషన్ ప్రతినిధి కూడా విదేశాంగ వ్యవహారాల శాఖ అధికారుల్ని కలిసి మాట్లాడాడు.

విద్యుచ్ఛక్తి కొరత మూడో పరిణామికలో తీరేట్లు లేదు

లోకసభలో సహాయమంత్రి శ్రీ అలగేశన్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 17

మూడో ప్రణాళికా కాలంలో విద్యుచ్ఛక్తి అవసరాలను పూర్తిగా తీర్చడం సాధ్యపడదని యీ వేళ లోకసభలో సహాయ మంత్రి శ్రీ ఎ. వి. అలగేశన్ తెలియబరిచారు. ప్రభుత్వము జరిపించిన సర్వేప్రకారం విద్యుచ్ఛక్తికై డిమాండు పెరుగుతున్నట్లు తేలిందనీ యీ డిమాండును తీర్చడానికెంత ప్రయత్నించినప్పటికీ మించినపని అవుతున్నదనీ ఆయన అన్నారు.

కాగా మూడో ప్రణాళికలోవిద్యుచ్ఛక్తి అవసరాల్ని పూర్తిగా తీర్చడం అసాధ్యమే ననిపిస్తున్నదని శ్రీ అలగేశన్ శ్రీ ఎస్. ఎం. బెనర్జీ ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

అనుబంధ ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ అలగేశన్ ఆంధ్రీ మైసూరు, పశ్చిమ బెంగాల్, మరికొన్ని ప్రదేశాల్లోతీవ్రముగా విద్యుచ్ఛక్తి కొరత ఉందనీ ఈ కొరత తీర్చడానికి 10 వేలకిలోవాట్ల ఉత్పత్తి శక్తిగల గ్యాస్ టర్బయిన్లను దిగుమతి చేసుకొనే అవకాశాన్ని గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ తెలిపారు.

శ్రీ హేంబారువా ప్రయివేటు సంస్థలు తమ విద్యుత్తు అవసరాలను తీర్చుకొనేందుకు తామే విద్యుదుత్పత్తి ఏర్పాట్లు చేసుకోడానికనుమతించవచ్చును కదా అని ప్రశ్నించగా అలా ఒక సంస్థ విషయములో అనుమతించబడిందనీ ఒక అల్యూమినం సంస్థ దరఖాస్తు పరిశీలించబడుతున్నదనీ శ్రీ అలగేశన్ చెప్పారు. ఇందువల్ల పారిశ్రామిక విధాన తీర్మానం ఉల్లంఘింపబడినట్లు కాదనీ అవసర సమయాల్లో విద్యుదుత్పత్తికి ప్రయివేటు సంస్థల సహకారం పొందకూడదని ఆ తీర్మానంలోలేదనీ ఆయన అన్నారు.

విద్యుచ్ఛక్తి కొరత తీర్చడానికై అధికోత్పత్తికి అనుగుణంగా ప్రతి రాష్ట్రానికీ అణు విద్యుత్పథకాలు ఆమోదింపబడ్డాయనీవాటి కవసరమయ్యేప్లాంటు ఇతర పరికరాల దిగుమతికి విదేశద్రవ్యము విడుదల చేయబడుతున్నదనీ మిగులు విద్యుచ్ఛక్తినికొరత ప్రాంతాలకుపంపి సాయపడేందుకు అంతరాష్ట్ర గ్రిడ్‌లు యేర్పాటు చేయడానికి కూడా ఆమోదింపబడిందనీ శ్రీ అలగేశన్ వివరించారు.

అంతరిక్షంలో బ్రిటిష్ శాస్త్రీయ పరికరాలు

వాతావరణ విద్యుత్‌స్థితి కొలతలు తీయడమే లక్ష్యం

లండన్, మే 17

బ్రిటన్, అమెరికాలు కలసి ఏప్రిల్ 26వతేదీన అంతరిక్షంలోనికి పంపించిన మొదటి అంతర్జాతీయ ఉపగ్రహం ఎస్-51 భూమికైన 200-600 మైళ్ళ ఎత్తులో తిరుగుతున్నది. దాదాపు సంవత్సరంలో 5000 సార్లు భూమి చుట్టూ తిరిగేట్టు యీ ఉపగ్రహాన్ని తయారుచేశారు.

ఫ్లారిడా (యు. యస్. ఎ) లోని కెనెవరల్ అగ్రంనుంచి మూడు దళాలలో వెళ్ళే డెల్టారాకెట్‌తో ఏప్రిల్ 26వతేది జి. ఎమ్. టి. 18-00 గంటలకు అంతరిక్షంలోనికి ఈ ఉపగ్రహాన్ని పంపించారు.

పంపించినతర్వాత కొద్దినిమిషాలకే భూమినుంచి దాదాపు 200 మైళ్ళ ఎత్తున ఉపగ్రహం భూమికి సమానాంతరంగా తిరిగి అగ్నేయదిశగా తిరుగనారంభించినది. రాకెట్- ఆ తర్వాత దక్షిణఅమెరికా సముద్రతీరగగనంలో గంటకు 18,000 మైళ్ళవేగంలో ఉపగ్రహాన్ని కక్షలోనికి పంపించారు.

ఆ తరువాత 20 నిమిషాలకు వేగమును, హెచ్. ఎమ్ ఎస్. జగుర్ లోకి వచ్చిన రేడియో "సిగ్నల్స్" సహాయంతో తగ్గించారు.

ఉపగ్రహం వ్యాసం 29"ఎత్తు 2"; బరువు సా॥ 150 "సోలార్ సెల్స్"తో కప్పిన నాలుగు చెడ్డవంటి పరికరములు ఉంచి విద్యుచ్ఛక్తి సప్లయి అవుతుంది.

భూమినుంచి చాలాఎత్తున గాలిలో విద్యుత్‌స్థితి ఏ విధంగా ఉంటుంది సూర్యునికీ అక్కడి విద్యుత్ స్థితికిగల సంబంధమేమిటి అనే అంశాలకు సంబంధించిన కొలతలను ఒక సంవత్సరం పాటు అంతరిక్షంలో యీ పరికరం నమోదుచేస్తుంది. ఇటువంటి యత్నాలలో ఇదే మొదటిది. కక్షపటి వెలుపలి భాగాలనుంచి వచ్చే (కాస్మిక్ పార్టికిల్స్) కొలతలను ఫారన్ బరోలో ఎగురుతున్న "కాన్ బెరా" విమానంలో యీ ఉపగ్రహం సహాయంతో తీస్తారు.

లండన్ యూనివర్సిటీ కాలేజి శాస్త్రవేత్తలు పౌ॥ 2,00,000ల ఖర్చుతో యీ పరికరాలను తయారు చేశారు. బిర్మింగ్‌హామ్ యూనివర్సిటీ లీసెస్టర్ విశ్వవిద్యాలయం, ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ శాస్త్రవేత్తలు ఈకృషిలో పాల్గొన్నారు. పరికరాలను పరిశోధనాలయంలో చాలా పరీక్ష చేశారు. ఆస్ట్రేలియాలో వూమెరా ప్రాంతంలో రాకెట్‌తో 150 మైళ్ళవరకూ అంతరిక్షంలోకి పంపించి పరీక్ష చేశారు.

...—

నెల్లూరులో ఒకకానిస్టేబిల్ మృతి

హైద్రాబాద్, మే 17

నెల్లూరుజిల్లా కందం గ్రామంలో ఒక వివాహ సందర్భంగా ప్రేల్చిన మతాబావల్ల గాయపడిన లక్ష్మణ్ సింగ్‌అను నెల్లూరు టౌన్ పోలీసుకు చెందిన కానిస్టేబిల్ నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో మరణించాడని ఇచటికి సమాచారమందింది.

బొంబాయిలో 43 గురికి గాయాలు

హోటల్ వర్కర్ల సమ్మె సందర్భంగా 79 మంది అరెస్టు

బొంబాయి, మే 17

నిన్న బొంబాయిలో జరిగిన హోటల్ వర్కర్ల సమ్మె సందర్భంగా నగరంలో అక్కడక్కడ జరిగిన అనేక సంఘటనల్లో 19 గురు పోలీసు అధికారులు, 20 మంది హోటల్ వర్కరులు గాయపడ్డారు. గాయపడిన హోటల్ వర్కర్లు సమ్మెలో చేరకుండా పనులకు వెళ్ళినవారు. సమ్మెలో ఉన్నవారు వీరిపైన పోలీసులపైన రాళ్ళు రువ్వారు.

పోలీసులు 79 మందిని అరెస్టు చేశారు.

వర్కర్లు రాళ్ళు రువ్విన సంఘటనల్లో దాదాపు 150 హోటళ్ళలోని ఫర్నిచర్ ఇతర వస్తువులు ధ్వంసమయినట్లు హోటల్ యజమానుల ప్రతినిధి ఒకరు చెప్పారు.

పాకాల- తిరుపతి- కాళహస్తిమధ్య డీసెల్ కార్లు

రైల్వేలమంత్రికి అందించిన మెమోరాండంలో అభ్యర్థన

తిరుపతి, మే 17

పాకాల-తిరుపతి, తిరుపతి- కాళహస్తిమధ్య డీసెల్ కార్లను నడుపాలని సూచిస్తూ రైల్వేల మంత్రికి గతవారంలో ఒక మెమోరాండం సమర్పించబడింది.

ఆంధ్రప్రదేశ్ పార్లమెంటుసభ్యులు కొందరు సర్దార్ స్వర్ణసింగ్‌కు అందజేసిన ఆ మెమోరాండంలో తిరుపతి-రేణిగుంట (6 మైళ్లు) లైనును బ్రాడ్ గేజిగా మార్చాలని కోరిన విషయం పాఠకులు తెలిసినదే.

—....

అల్జీరియాకు తిరిగి ముస్లింకాందిశీకుల రాక

రోజుకు మూడు వేల మంది

ట్యునిస్, మే 17

ముస్లిం శాందిశీకులు తిరిగి స్వదేశమైన అల్జీరియాకు రావడం నేడు ప్రారంభించారు.

రోడ్డు శకటాలలోను, రైళ్ళలోను వారు మొరాక్కో లోని మూడు కేంద్రాలనుండి రోజుకు మూడు వేల నుండి చొప్పున తిరిగి వస్తున్నారు.

ఐక్యరాజ్య సమితి శాందిశీకుల కమిషన్ ఆధ్వర్యాన ఈముస్లిం శాందిశీకుల తిరుగురాక నిర్వహించబడుతున్నది.

...—

ఫ్రెంచి మంత్రివర్గ పునర్నిర్మాణం

ప్యారిస్, మే 17

నిన్న అయిదుగురు ఫ్రెంచి ఎం. ఆర్. పి. మంత్రులు రాజీనామాఇచ్చినందున ప్రధాని పాంపిడో మంత్రివర్గాన్ని పునర్నిర్మించాడు.

ఒక కొత్తమంత్రిని ఆతడు నియమించాడు మూడు స్వల్పక్యాబినెట్ పదవులు రద్దు కావించబడ్డాయి. ప్లానింగు శాఖను ప్రధాని తానే స్వీకరించాడు.

ఎలిత్ ప్యాలెస్ ప్రకటన ప్రకారం ప్రెసిడెంట్ డిగాల్ ఆ అయిదుగురు మంత్రుల రాజీనామాల్ని ఆమోదించి పాంపిడో పునర్నిర్మాణప్రతిపాదనల్ని అంగీకరించారని తెలుస్తున్నది.

...—

చేతిబాంబు ప్రేలి ముగ్గురు బాలుర మృతి

మరో ముగ్గురికి గాయాలు; గోవాలో సంఘటన

పాంజిం, మే 17

మంగళవారంనాడు సాయంత్రం కానకోనాలోన్సెల్కో ప్రాంతంలోని పసాల్ గ్రామంలో ఒక చేతి బాంబు పేలి ముగ్గురు పిల్లలు చనిపోయారు, మరో ముగ్గురు గాయపడినారు.

ఈ ప్రాంతంలో పోలీసుచర్య సమయంలో పారిపోతూ పోర్చుగీసు సేనలు చాలా చేతి బాంబుల్ని విసిరి వెళ్ళిపోయాయట అలా విసరబడి ప్రేలిన వాటిలో ఒకబాంబును పిల్లలు ఆట వస్తువుగా వాడుకొన్నప్పుడు అది ప్రేలి ఈ ప్రమాదం సంభవించి ఉంటుందని భావించబడింది.

---

3 స్నర లక్షల దొంగ బంగారం పట్టుబడి

శాంతాక్రజ్ విమానాశ్రయంలో ఒక బ్రిటిష్‌పౌరుని నిర్బంధం

బొంబాయి, మే 17

మూడున్నర లక్షల విలువగల 28 కిలోగ్రాముల దొంగ బంగారం పట్టుబడినందున రోవాల్డు లాస్ స్టాంటన్ అను ఒక బ్రిటిష్ పౌరుని ఈ ఉదయం శాంతాక్రజ్ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు నిలిపివేశారు. స్టాంటన్ లండన్ నుండివచ్చాడు కిలోగ్రాంకు ఒకదిమ్మచొప్పున 28 దిమ్మల బంగారం ఆతనివద్ద పట్టుబడింది. అది రావడానికై ప్రత్యేకంగా కుట్టబడిన జాకెట్ నాతడు ధరించాడు. స్టాంటన్ సింగపూరుకు వెళ్ళుతున్నాడు. శుక్రవారం నాడాతడు బొంబాయి నుండి వెళ్ళిపోవాల్సి ఉంది.

అల్జీరియాలో 4[illegible] మంది మరణాలు

అల్జీర్స్, మే 17

అల్జీరియా అంతటా మే 16 న జరిగిన వివిధ సంఘటనలలో మొత్తం 42 మంది మరణించారు, 98 మంది గాయపడినారు. చనిపోయినవారిలో 34 మంది ముస్లిలు, 8 గురు యిరోపియులు.

స్విట్జర్లాండ్‌చే 50 మిలియన్ ఫ్రాంకుల సహాయం

జెన్నా, మే 17

భారతదేశ వినియోగానికై 50 మిలియన్ స్విస్ ఫ్రాంకులను దీర్ఘకాల పరపతి సౌకర్యపు రెండో కిస్తీగా స్విట్జర్లాండ్ ప్రభుత్వం అందజేసింది.

ఇండియా, స్విట్జర్లాండ్ దేశాల మధ్య 1960 జులై 80న జరిగిన ఆర్థిక ఒడంబడిక ఆధారంగా యీ పరపతి సౌకర్యం కల్పించబడుతున్నది.

మొదటికిస్తీగా 60 మిలియన్ స్విస్ ఫ్రాంకులు 1960 లో ఒప్పందం కుదిరినప్పుడే అందజేయబడ్డాయి. వాటిని పూర్తిగా వినియోగించుకొని ఇండియా యంత్రాల్ని కొన్నది.

ఒప్పందం ప్రకారం మొత్తం 100 మిలియన్ ఫ్రాంకులు సహాయం లభించాల్సి ఉండగా యిప్పుడు రెండో కిస్తీ సందర్భంగా 10 మిలియన్ స్విస్ ఫ్రాంకుల సహాయం అధికం చేయబడింది.

ఇంకా పాత తూకాలే వాడకం

ప్రభుత్వ సిబ్బంది అసామర్థ్యానికి నిదర్శనం

హైద్రాబాదు, మే 17

రెండు సంవత్సరాల క్రితము పాత తూకాలకు బదులు నూతన మెట్రిక్ తూకాల వర్తన ప్రవేశపెట్టబడింది. కాని నూతన తూకాలు జంటనగరాలలో తరుచుగా వాడుటలేదని తెలియుచున్నది.

ప్రభుత్వ ఉత్తర్వులకు వ్యతిరేకంగా పాత తూకములను వాడునట్టివ్యాపారులకు వ్యతిరేకంగా ప్రభుత్వ సిబ్బంది చర్యతీసుకొనటలేదని. ప్రభుత్వ సిబ్బంది అసామర్థ్యంవల్ల వ్యాపారులు ప్రజలను మోసగిస్తున్నారని తెలియుచున్నది.

సమితిలో అంతరిక్ష వ్యవహారాల విభాగం ఏర్పాటు

న్యూయార్క్, మే 17

అంతరిక్ష వ్యవహారాలకు సంబంధించిన ఒక ప్రత్యేక విభాగాన్ని ఐక్యరాజ్యసమితి సెక్రటేరియట్‌లో ఏర్పాటు చేసినట్లు నేడు ప్రకటింపబడింది. ఈ అంతరిక్ష వ్యవహారాల విభాగానికి అధితిగా ఐక్యఅరబ్ రిపబ్లిక్‌కుచెందిన అజ్జెల్ ఘనీ నియమింపబడ్డాడు ఈతడు అంతరిక్ష వ్యవహారాలశాంతియుత వినియోగానికి చెందిన సమితి కమిటీ కార్యదర్శి కూడా.

ముఖ్యంగా యీవిభాగం పనులన్నీ భద్రతాసంఘం, రాజకీయ సమస్యల సమితి అండర్ సెక్రటరీ యాజిన్ కిస్సెలేవ్ (రష్యా) చూస్తుంటాడు. ఈవిభాగంలో శాస్త్రీయ సలహాదారులు, రాజకీయనిపుణులు ఉంటారు.

శాలిస్బరీ ప్రాంతంలో నిషేధాజ్ఞలు

శాలిస్బరీ, మే 17

శాలిస్బరీ ప్రాంతంలో మూడు వెలలపాటు అన్నిరాజకీయ బహిరంగ సమావేశాలూ నిషేధింపబడ్డాయి. చీఫ్ మేజస్ట్రేట్ జారీచేసిన యీ ఉత్తర్వును 72 గంటల్లో న్యాయశాఖా మంత్రి ధ్రువపరచాలి ఉంతవి జిల్లాలో కూడా ఇలాగే నిషేధాజ్ఞలు జారీ అయ్యాయి.

ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 50 వ జన్మదినోత్సవం సందర్భంగా 17వతేదీనుండి 19 వరకు ప్రదేశ్ యువజన కాంగ్రెస అధ్యర్యాన అటల పోటీలు నిర్వహించబడుతున్నాయి.

వేలం అమ్మకం

హైదరాబాద్, జిల్లాతాలూకా గర్బీ ఈస్టు మారేడపల్లిలో "గఫూర్ బ్యారెక్స్"కు అనుకొని యున్న 14 ఎకరములు 81 గుంటలభూమి సర్వే నెం. 74/3 అన్ని సౌకర్యములు గలిగి యున్నట్టి దానిని, 3 విడి ప్లాట్లలో 20-5-62 ఆదివారం ఉ॥ 9-00 గం. వేలంలో అమ్మబడును. వేలానింగ్ సాయిటీలకు పదవ కాశము.

మహమ్మద్ మహబూబ్
ప్రభుత్వ మరియు పబ్లిక్ ఆక్షనీర్స్
ప్రొ॥ మదీనా ఆక్షన్ హౌస్.
మదీనా బిల్డింగ్.

22 వ సోలో వారం

సుబోధ్ ముఖర్జీ వారి

జంగ్లీ (ఈస్టుమ్యాన్ కలర్)

కా॥ షమ్మీకపూర్, సైరాబాను.
నిర్మాత, దర్శకుడు: సుబోధ్ ముఖర్జీ.
సంగీతం: శంకర్ - జైకిషన్

దిల్‌షాద్ హైదరాబాద్ **అజంతా** నికింద్రాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30
9 వ వారము.
థీపక్ - లాతూర్.
8 వ వారము.
అమర్ ఛాయా చిత్రమందిర్ జాల్నా.
2 వ వారం!
చంద్రకాంత్— రాయ్‌చూర్.
—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

5వ సంయుక్త వారం

ఫిలిమ్ ఫాన్‌టెన్ సమర్పించు

బర్మారోడ్

కా॥ అశోక్‌కుమార్, షేక్ ముక్తార్, కుమ్‌కుమ్. మోతీసాగర్
విజయచౌదరి.

ప్యాలెస్-హైదరాబాదు
నేడు 8 ఆటలు: 3-30, 6-30, 9-30
—మ్యూజికల్ ఫిలిమ్స్ విడుదల.

4 వ సంయుక్త వారం

బొంబై-కా-చోర్

నారంగ్ హైదరాబాద్ — ప్రతి రోజు 4 ఆటలు: 12-15, 3-15, 6-30, 9-30.

ప్యారడైజ్ సికింద్రాబాద్ — ప్రతి రోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

మరియు రాజరాజేశ్వరి- వరంగల్
—మూవీస్ విడుదల.



హైదరాబాదు-ఎ

406.4 మీ (740 కిలోసై)

మే 19 శనివారం

ఉ॥ 5-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 విజయవాడవలె, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 బృందగానం, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, కార్మికస్త్రీల సంక్షేమకేంద్రం, గోష్ఠి, విజ్ఞానరంగిణి: భాగ్యచక్రాలు రూపకము రచన: వి. సదానంద వార్తావాహిని, సినీగీతి. 1-00 వనితా వాణి 1-30 లలిత్ సంగీత్: జి. సరోజిని, 1-45 విరామ సంగీతం, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-30 బాలానందం. పిల్లల కార్యక్రమము. 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తాకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నవరస్ ఉర్దూలో కార్యక్రమము 7-00 తె-వా, 7-15 ఘజల్, గీత్: సుధా మల్హోత్రా సుజాతా చక్రవర్తి, 7-25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు [ఉర్దూ] 7-30 ప్రసంగము, 7-40 ప్రశ్నోత్తరాలు, 8-00 ముష్కురాతి స్మృతియాన్ ప్రసంగము [హిందీ] రామేశ్వర్ సింగ్ కాశ్యప, 8-10 విరామ సంగీతం, 8-15 ఆంగ్లప్రసంగం 8-25 విరామసంగీతం, 8-30 రేడియో న్యూస్ రీల్, 8-45 చెప్పుకోతగ్గ వార్తలు. వార్తానమీక్ష. 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారతసంగీత కార్యక్రమము, ఆకాశవాణి వాద్యవృంద [ఢిల్లీనుండి రిలే]. 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎవలె, 7-45 ప్రసార సమాప్తి.

49 02మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎవలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎవలె 2-00 వి. ఎస్. లక్ష్మీనారాయణన్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-15 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, ఫిల్మ్‌గీతము, విశేషాలేమిటి? చేయంగల చిన్నపాలు 7-30 హైదరాబాదు ఎవలె, 8-00 నాదస్వరం, 8-15 హైదరాబాద్ ఎ వలె, 9-15 నాటిక 9-30 హైదరాబాదు ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయము. 6-35 భక్తిరంజని, 6-55 ప్రసార విశేషాలు. 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ 7-30 మంచిరాజు సత్యనారాయణ మూర్తి 8-00అం-వా, 8-15హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం 1-00 వనితావాణి స్త్రీలకార్యక్రమం సారవాధ్ నాటిక, 1-30 టి పి సుబ్రహ్మణ్య పిళ్ళై. నాదస్వరము, 1-50 తె-వా, 2-00 బొమ్మరిల్లు, పిల్లల కార్యక్రమము. 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థులకార్యక్రమం, ప్రబంధనాయికలు, మాలదాసరి (ఆముక్తమాల్యద) రూపకము మార్కెట్ సమీక్ష ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, ఫిల్మ్‌గీతమువిశేషాలేమిటి? చేయంగల చిన్నపములు, 7-30 మనదేశ సమైక్యతా లక్ష్యాలు: చారిత్రక పరిశీలనప్రసంగం టి సత్యనారాయణ మూర్తి, 7-40 ఫిల్మ్ సంగీతం, 8-00 మహాభినిష్క్రమణము. నాటిక హిందీ మాతృశ్రీ; భగవచ్ఛరణ్ ఉపాధ్యాయ తెనుగు: కప్పగంతుల సత్యనారాయణ 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 విరామ సంగీతము. 8-45 హైదరాబాద్ వలె, 9-00 అం-వా, 9-15 ఆస్తులకోసము నాటిక, రచన: సి రామమోహనరావు, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము, ఆకాశవాణి వాద్యవృంద [ఢిల్లీనుండి రిలే] 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఉత్తర రొడేషియా స్వాతంత్ర్యానికి తేదీ నిర్ణయం

బ్రిటన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని వలస విధాన కమిటీ తీర్మానం

న్యూయార్కు, మే 17

రొడేషియా సమాఖ్యను విభజించి ఉత్తరరొడేషియా స్వాతంత్ర్య ప్రకటనకు ఒకతేదీని నిర్ణయించుటకు బ్రిటన్ తక్షణమే చర్యలుతీసుకోవాలని కోరుతూ నిన్న నివేదికను ఐక్యరాజ్యసమితి వలస విధాన ప్రత్యేకకమిటీ నిన్న ఆమోదించింది

నివేదికకు వ్యతిరేకంగా బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియా, ఇటలీ ఓటు చేసినవి. కాని మిగతా 18 సభ్య దేశాలలో 12 అనుకూలంగా యుండినవి. ఒక్క దేశం మాత్రం సమావేశానికి హాజరుకాలేదు. నివేదిక యిక సర్వ సభ్యసమావేశంలో ప్రవేశ పెట్టబడుతుంది.

సమితికి రొడేషియా విషయంలో సిఫార్సులు చేయు అధికారంలేదని, అందువల్ల బ్రిటన్ సిఫార్సులకు కట్టుబడదని బ్రిటన్ ప్రతినిధి అన్నారు. నివేదికవల్ల సమస్య మరీ క్లిష్ట మౌతుంది. సమితి సమస్యను పరిష్కరించాలిగాని క్లిష్టతరం చేయగూడదని ఆయన అన్నారు.

ఉత్తర రొడేషియా స్వాతంత్ర్య ప్రకటనకై తేదీని నిర్ణయించాలని సమితినికోరు ప్రయత్నం పట్ల బ్రిటన్ ప్రతినిధి విచారం వెలిబుచ్చారు. "ఉత్తర రొడేషియాలో యెన్నికైన ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులు ఆ విషయమై చర్చలు జరుపాలని మేము భావిస్తాము" అని ఆయన అన్నారు సమితి సిఫార్సులు చేయగూడదనికూడ ఆయన కోరారు.

థాయిలాండ్ కోరితేనే బ్రిటిష్ సేనల సహాయం

లండన్, మే 17

థాయిలాండ్ రక్షణకై చేరుతున్న అమెరికా సేనలకు పాయంగా బ్రిటన్ కూడా సేనల్ని పంపవలసిందని కోర్తూ థాయి ప్రభుత్వం ఇంకా అభ్యర్థన పంపలేదని బ్రిటిష్ విదేశాంగ శాఖ ద్వారా తెలిసింది. థాయిలాండుకు సేనల్నిపంపాలని కోరవలసింది థాయి ప్రభుత్వమే గాని సీటో సంస్థ కాదని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు. అలా థాయిలాండ్‌కోరితే బ్రిటిష్ ప్రభుత్వం ఆలోచించగలదని అతడన్నాడు.

నిన్న సాయంత్రం బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ అధ్యక్షతన మంత్రివర్గరక్షణ వ్యవహారాల సంఘం సమావేశమయి లావోస్ సమస్యను చర్చించినట్లుతెలుస్తున్నది

థాయిలాండ్‌కు అమెరికా సేనల్ని పంపడాన్ని బ్రిటన్ సమర్థిస్తూ లావోస్ సమస్య శాంతియుతంగా పరిష్కారం కాగలదని ఆశిస్తున్నదట.

మైసూర్ రాష్ట్ర ముఖ్యమంత్రిత్వం

వచ్చేనెల తొలిభాగంలో శ్రీ నిజలింగప్ప స్వీకారం

న్యూఢిల్లీ, మే 17

మైసూరురాష్ట్ర శాసన సభకు ఎన్నుకోబడిన మైసూర్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు ఎస్. నిజలింగప్ప వచ్చేనెల తొలిభాగములో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిత్వాన్ని స్వీకరిస్తారు.

ప్రస్తుత ముఖ్యమంత్రి ఎస్. ఆర్ శాంతినుండి రాష్ట్ర నాయకత్వాన్ని స్వీకరించడానికి వీరికి కాంగ్రెసు హైకమాండు అనుమతి లభించింది నిజలింగప్ప నిన్న హోంమంత్రి లాల్ బహదూర్ శాస్త్రిని నేడు ప్రధాని నెహ్రూను కలిసి సంప్రదించారు. ఈ నెలాఖరులోగా మైసూరు రాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశమై నిజలింగప్పను నాయకునిగా ఎన్నుకుంటుంది-

నేడు నిజలింగప్ప ఇక్కడి నుండి బెంగ్లూరు వెళ్ళిపోయారు.

సరిహద్దు తగాదాల్లో నెహ్రూ విధానసమర్థన

భారతకమ్యూనిస్టుపార్టీ విధానంపై ప్రొ॥ హీరెన్ ముఖర్జీ స్పష్టీకరణ

శ్రీనగర్, మే 17

పాకిస్తాన్ ఆక్రమ ఆక్రమణలో ఉన్న కాశ్మీర్ భూభాగంతో తనకుగల సరిహద్దుల్ని స్థిరీకరించు కోడానికయి పాకిస్తాన్‌తో చర్చలకు చైనా పూను కోడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకిస్తున్నదని నిన్న ఇక్కడొకవిలేఖరుల గోష్ఠిలో లోకసభ కమ్యూనిస్టు వర్గ డిప్యూటీ నాయకుడు ప్రొ॥ హీరెన్ ముఖర్జీ అన్నారు.

భారత కమ్యూనిస్టుపార్టీ యీవిషయంలో భారత ప్రభుత్వ విధానాన్ని బలపరుస్తుందని శ్రీ ముఖర్జీతెలిపారు.

చైనా ఇండియాపై దాడి చేస్తే కమ్యూనిస్టుపార్టీ ఏ విధానాన్ని అవలంబిస్తుందన్న ప్రశ్నకు శ్రీ హీరెన్ ముఖర్జీ జవాబిస్తూ చైనా- భారత దేశాలమధ్య సరిహద్దుతగాదా శాంతియుతంగా పరిష్కరింప బడుతుందని ఆశిద్దామన్నారు. మన సరిహద్దులకు కమ్యూనిస్టు చైనావల్ల గాని మరే దేశంవల్లగాని ప్రమాదం ఏర్పడితే దేశసమగ్రతనుకాపాడడానికి కమ్యూనిస్టుపార్టీ సిద్ధపడగలదని ఇదివరకే స్పష్టపరచబడిందని ఆయన పేర్కొన్నారు

సరిహద్దు వ్యవహారాలలో భారత ప్రభుత్వ విధానాన్ని ప్రధానినెహ్రూ విధానాన్ని కమ్యూనిస్టుపార్టీ బలపరుస్తుందని శ్రీ హీరెన్ ముఖర్జీ స్పష్టపరిచారు.

.....

నిజామాబాదు బాలికా పాఠశాల ఫలితాలు

(మా విలేఖరి)

నిజామాబాద్, మే 17

నిజామాబాద్ ప్రభుత్వోన్నత బాలికాపాఠశాలలో గత సంవత్సరం కన్న ఈ సంవత్సరం ఫలితాలు చాల తక్కువగా ఉన్నాయి. గత సంవత్సరములో బాలికల తలిదండ్రుల కోరికపైన కొంతమంది బాలికలను ప్రమోట్ చేయటం జరిగింది. ఈ సంవత్సరం పరీక్షలలో తప్పి పోయారని, గత సంవత్సరం 90 శాతం ఫలితాలు ఉండెననీ, హిందూస్తానీ మరాఠీ తరగతులకన్న తెలుగుతరగతుల ఫలితాలే చాల తక్కువగా ఉన్నాయనీ తెలుస్తున్నది పాఠశాల భవనము తరగతులకు సరిపోవుటలేదు. ట్రయినింగ్ పొందిన ఉపాధ్యాయినులు కూడా సరిగా లేకపోవుటచే ఫలితాలు సరిగా ఉండడం లేదని ప్రధానోపాధ్యాయిని శ్రీమతి సాదత్ ఉన్నీసా బేగం తెలియజేశారు.

వైశ్య యువజన సంఘ ఎన్నికలు

నిజామాబాద్ వైశ్య యువజన సంఘ వార్షికోత్సవం ఈమధ్య జరిగినది. కొత్త సంవత్సరమునకు ఈదిగువ కార్యవర్గము ఎన్నికయినది. అధ్యక్షు, ఉపాధ్యక్షులు శ్రీయుతులు బద్దెవిఠల్, ముక్క చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి శ్రీ పండరీనాథ్, ఉపకార్యదర్శి శ్రీ పయితర్ రామేశ్వర్, కోశాధికారి శ్రీ ముక్క శ్రీనివాస్, సంఘ సలహాదారు శ్రీ లెజుగం వాగభూషణము, వైశ్య యువజన సంఘం మార్కెట్ భవనమునకు మూడు వేల ఐదువందలు చందా ఇచ్చి లాజపోషక స్థాయి పొందినది.

ఈమధ్య పంచాయత్‌సమితి అసోసియేషన్‌కు ఎన్నికలు జరిగి అధ్యక్షులుగా శ్రీ కిషన్‌రావు, ఉపాధ్యక్షులుగా శ్రీ రాజారెడ్డి కార్యదర్శిగా శ్రీరన పింగరావులు ఎన్నికయినారు.

నిర్లక్ష్యంగా కారు నడిపినందుకు శిక్ష

యువతుల్ని అల్లరి పెట్టిన ఐదుగురికి జరిమానా

హైదరాబాదు మే 17

వేగంగా నిర్లక్ష్యంగా కారు నడిపిన నేరానికి కుమార్ అను 28 సంవత్సరాల యువకునికి 6వ నగర మేజిస్ట్రేట్ శ్రీ ఐ రామనారాయణ రెడ్డి రు. 100 జరిమానా లేదా 6 నెలల ఖైదుశిక్ష విధించారు.

జూదపు నిరోధచట్టం క్రింద బాబు అనువ్యక్తికి ఆయనే రు. 100 జరిమానా లేదా నెలరోజుల ఖైదు శిక్ష విధించారు. ఈనేరస్తుడు సట్టావ్యాపారము నడుపుతుండగా అరెస్టు చేయబడ్డాడు.

అమీర్‌పేటలోని సినిమావద్దయువతుల్ని అల్లరి చేసిన 5 గురు యువకులకు మూడో నగర మేజిస్ట్రేటు శ్రీ వై ఏ. యాదగిరిరావు రు. 25 చొప్పున జరిమానా విధించారు.

మెర్స్ కల్వసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు ఫోన్ నెం. 44!2

హైదరాబాద్, మే 17

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలకుర్లు బియ్యం	54-00 57-25
గుజ్జలు	59-00 60-00
నెం. 10 నెంబర్లు	51-00 57.00
దొడ్డు బియ్యం	48-00 52 00
గంట్కలు	53-00 54-00
వాసకరాలు	54-00 57.00
బంగారు తీగెలు	63-00 76 00
గొట్టెబియ్యం	43-00 45-00
24 నెంబర్లు	65-00 66 00
ఎస్. కె. బియ్యం	64-00 65-00
కొత్తసాంబర్లు	64-00 78-00
పాతసాంబర్లు	83-00 94-00
కుసుమ బియ్యం	55-00 58-50
పర్చకొన్నలు	38-00 39-00
చప్పికొన్నలు	38-00 41-00
తెల్లకొన్నలు	48-00 48-00
పసుపు	152-00 154-00
కందులు పెద్దవి	51-00 53 75
కందులు చిన్నవి	45-00 47-70
మినుములు	72-00 73-50
పెసలు	44-50 46 00
ఉలవలు	49 50 55-00
పెసలు	27-00 30-00
తెల్లం	48-00 50-00
మిరపకాయలు	145-00 280-00
చింతపండు	62-00 79-00
వుల్లిగడ్డ	8.50 11-50
యెల్లిగడ్డ	74-00 78-00
తెల్లనువ్వులు	118-00 125-00
ఆముదాలు	63-00 66-00
ధనియాలు	60-00 67-00
కుసుమలు	49 00 53-00
ఇలాతిపల్కు పెద్దది	102-00 103-00
ఇలాతిపల్కు సం॥ 18	74-00- 81- 0
అన్ని గోధుమలు	57-00 64 00
శరబతి గోధుమలు	56 00 63-00
పట్టిగింజలు	84.00 89-50
కందిపప్పు పెద్దది	67-00 69-00
కందిపప్పు చిన్నది.	60-00 62-00
సెనగపప్పు	53 00 56-00
మినుపపప్పు	100-00 102-00
పెసరపప్పు	70-00 72-00
పల్కుమూటె 10 కిలో	18-50 18-56
కళ్ళుపిండి	24-50 25 00

.....

ఏడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు నూతన స్కేళ్ళు

నవంబర్ 1958 నుండి అమలు పరచాలని శ్రీ రాఘవాచారి విజ్ఞప్తి

హైదరాబాదు, మే 17

తెలంగాణ ఏడెడ్ పాఠశాలలందు తెలంగాణ స్కేళ్ళను కలిగియున్న ఉపాధ్యాయులకు నూతన స్కేళ్ళు 25శాతం మేరకు వర్తింప జేయాలని ప్రభుత్వం 1932 మే 2 వ తేదీన జారీ చేసిన జి.ఓ. ద్వారా ఉత్తర్వు చేసింది ప్రతిపాలకవర్గంక్రింద పనిచేయు ఉపాధ్యాయుల సీనియారిటీ వేర్వేరుగా పరిగణింపబడుతుంది పే స్కేళ్ళను గూర్చి ప్రభుత్వం జారీచేసినఉత్తర్వులు సర్వీసు కండిషన్లు ఏడెడ్ పాఠశాలలందలి ఉపాధ్యాయులకు తెలియవు కనుక ఏడెడ్ పాఠశాలల గిల్డుకు అట్టి ఉత్తర్వుల ప్రతి నంపాలని, ప్రభుత్వ ఉత్తర్వులను ఉపాధ్యాయులకు తెలియజేయాలని పాఠశాలల పాలక వర్గాలను కోరాలని శ్రీ వి పి. రాఘవాచారి ఎమ్ ఎల్ సి. సూచించారు.

154-276. 180-190, 81-180 తెలంగాణ స్కేళ్ళు 150-300.90-200, 75-150 స్కేళ్ళ క్రిందకు తేబడినవి. ప్రభుత్వ ఉపాధ్యాయులకు నూతన స్కేళ్ళు యింతవరకే వర్తింపజేయబడినవి. కాని ఏడెడ్ పాఠశాలల విషయములో మొత్తం ఏడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులను లెక్కలోకి తీసుకోవాలా? అను విషయమై జి. ఓ. లో యేమీ తెలుపనందున ఏడెడ్ ఉపాధ్యాయులకు, ప్రభుత్వోపాధ్యాయులతోపాటు యీ సౌకర్యం లభించలేదు.

ఈనెలలో జారీచేసిన జి ఓ ప్రకారం ప్రతి ఏడెడ్ పాఠశాలలోని 4 గురు ఉపాధ్యాయుల్లో ఒకరికి నూతన స్కేలు యివ్వవచ్చు కాని 4గురికన్నా తక్కువసంఖ్య యున్న నూతనస్కేలు వర్తింపజేయుటకు వీలు లేదు. ఇది ఏడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు గొప్ప అన్యాయమే కాగలదు.

4గురికన్న ఉపాధ్యాయుల సంఖ్య తక్కువున్నా కనీసం ఒక నూతన స్కేలు కు ప్రతి ఏడెడ్ పాఠశాలలో అవకాశం కలిపించాలని, నూతన స్కేళ్లను 1958 నవంబర్ 1 నుండి అమలుపరచాలని శ్రీ రాఘవాచారి కోరారు.

ఒక ఆదర్శమయిన కానుక...!

...ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో ... తన స్వంత పాస్ బుక్ ...

... తన పిల్లలందరూ ఇదే కర్మమునకు బదులు ... చెందుట గమనించి ... పొందుము!

ప్రత్యేక సౌకర్యము

... 100 చెక్కులు:

3% వడ్డీ ...

ది బ్యాంక్ అఫ్ ఇండియా లిమిటెడ్

టి. డి. కన్వారా, జనరల్ మేనేజర్

చింతలూ చీకాకులతో జీర్ణశక్తి దెబ్బతింటుంది

మన దేహంలో, ఉదరకోశంనుంచి మెదడుకుపోయే నరాలు కొన్ని ఉంటాయి. చింతతో, ఉద్రేకంతో బుర్ర వేడెక్కినప్పుడల్లా ఈ నరాలు, జీర్ణకోశం పనిచేయకుండా లిగబెట్టి, రక్తనాళాలలో ఎడ్రినలిన్‌వంటి రసాయనిక ద్రవ్యాలను గుమ్మరిస్తాయి. ఎప్పుడూ పనిచేస్తూవుండే వాళ్లకి ఇది ఉపకరించినా, కాయకష్టం తక్కువైనవారికి మాత్రం ఇందువల్ల జీర్ణశక్తి ధ్వంసం అవుతుంది. వ్యాపారపులలో నూటికి అరవై మంది అజీర్తితోబాధపడడానికి ఇదే కారణం. ఏమైనా తినగానే నొప్పి వస్తుంది.

హ్యూలెట్స్ మిక్స్చర్ తీసుకుంటే నొప్పి వెంటనే తగ్గుతుంది. బాగా గుణం ఇస్తుంది. ఉదరకోశం లోపలివైపున ఇది కవచంలా కమ్ముకుంటుంది. కడుపులో మంట కలిగించే రసాయనిక ద్రవ్యాల తీవ్రతను అణచివేస్తుంది. ఆహారం చక్కగా కరిగి అరిగిపోవడానికి తోడ్పడుతుంది. 80 సంవత్సరాలుగా వైద్యులు దీనిని సిఫార్సు చేస్తున్నారు. పిల్లలు అజీర్తికికూడా హ్యూలెట్స్ మిక్స్చర్ చక్కగా పనిచేస్తుంది.

అజీర్ణ విరేచనాలకు నల్లమందు కలిసిన హ్యూలెట్స్ మిక్స్చర్ వాడండి.

"హ్యూలెట్స్ మిక్స్చర్ పుచ్చుకోవడం మొదలుపెట్టినప్పటినుంచీ నేను క్షేమంగా భోజనం చేయగలుగుతున్నాను"

ఎ. జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
88/ఎ, వైనియప్పు నాయక్ వీధి, మద్రాసు - 3.

సిరికొండనుండి సుద్దపల్లి వేములవాడ, ఆర్మూరుదులకు రోడ్లు

నిర్మాణావశ్యకతను వివరిస్తూ కొన్ని సూచనలు

(ప్ర. వి.)

సిరికొండ, మే 17

సిరికొండనుండి ఏ కంకర రోడ్డు గాని మొరంరోడ్డుగాని 18 లేక 20 మైళ్ళకన్న దగ్గరలో లేవు. సిరికొండ నుండి 20 మైళ్లదూరంలో సుద్దపల్లివద్ద హైద్రాబాదునాగ్పూర్ తారురోడ్డుకు కలుపునట్లుగా సుద్దపల్లినుండి సిరికొండకు కంకరరోడ్డును నిర్మించ వలసిన అవసరము ఉన్నది. సిరికొండ నుండి వేములవాడ 16 మైళ్ళ దూరములో గలదు. వేములవాడ గొప్ప యాత్రాస్థలము శివరాత్రికి ఇక్కడ జాతర జరుగును. కనుక సిరికొండ మీదుగా వేములవాడకు గూడ కంకర రోడ్డు నిర్మించవలసిన అవసరము చాలగలదు నిజామాబాద్ జిల్లాపరిషత్తువారుగాని. పి. డబ్ల్యు. డి. వారుగాని శ్రద్ధతీసుకొని ఈ రోడ్డును నిర్మించిన బాగుండును. వాగులపైన వంతెనల నిర్మాణంగూడ చాల ప్రధానమైనది. వర్షాకాలములో ఈ ప్రాంతంవారికి రాకపోకలసౌకర్యములు ఏమిలేవు. సుద్దపల్లినుండియానంపల్లి,సుద్దం దుబ్బాక, కొండూరుమీదుగా సిరికొండకు రోడ్డు నిర్మించవలయును. సుద్దం వాగుపైన రామడ్డు ప్రాజెక్టు కట్టుచున్నారు. ఇక్కడ ఆఫీసర్లకు, ఇంజనీర్లకు గృహనిర్మాణంజరుగుచున్నది. ఇందల్వాయి నుండి సిరికొండ 18మైళ్ళదూరములో గలదు. హైద్రాబాద్- నిజామాబాద్ తారురోడ్డును కలుపుచోటుకు కనుక ఇందల్ వాయినుండి భీంగల్‌కు రోడ్డు నిర్మించిన బాగుండును. సిరికొండ మరియు యితర 40 లేక 50 గ్రామాలకు ఆర్మూరు తాలూకా కేంద్రము గనుక తూర్పు ప్రజలకు తాలూకా కేంద్రానికి పోవటానికి ఏరోడ్డులేదు గనుక సిరికొండ నుండి ఆర్మూర్ 24మైళ్ళు కంకర రోడ్డును నిర్మించిన రాకపోకలకు చాల బాగుండును. ఈ ప్రాంతమువారికి విద్యా, వైద్య, విద్యుచ్ఛక్తి, రాకపోకలు నీటిపారుదలకు చెర్వులకు మరమ్మతులు లేక ప్రజలు చాల ఇబ్బందులు పడుచున్నారు

.....



శ్రీహనుమాన్ వ్యాయామశాల

శ్రీ హనుమాన్ వ్యాయామశాల సర్వ సభ్య సమావేశంలో ఈ దిగువ ట్రస్టీలు ఎన్నికయినారు:

డా॥ బి. రామకృష్ణరావు, స్వామీ రామానంద తీర్థ, ఎల్.ఎన్. గుప్త, వాసుదేవనాయక్, ఎర్రం సత్యనారాయణ, బి కె. నల్దుర్గుకర్, విశ్వనాథం

శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవం

చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వస్తిశ్రీ శుభకృతునామ సంవత్సర వైశాఖ శు॥ 14 శుక్రవారం 18 వ తేదీన ఆరంభించి వైశాఖ బ॥ 7 శనివారం 26 వ తేదీ వరకు ప్రతి దినము ఉదయం 8 గంటల నుండి వేదపారాయణ, హోమ బలిహరణాదులు శ్రీ స్వామివారి సేవలు మధ్యాహ్నం 12 వరకు జరుగును. సాయంత్రం 6 గంటలనుంచి శేషవాహనాది సేవలు 10 నుంచి హరికథలు భజనలు జర్గును. వైశాఖ బ॥ 3 మంగళవారం 22 వ తేదీ సాయంత్రం 6 నుంచి శ్రీస్వామి వారి కల్యాణ మహోత్సవము. 24 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి శృంగార రథోత్సవము జరుగును. శనివారం26వ తేదీన శృంగారడోలోత్సవము జరుగును

హయిద్రాబాద్ పట్టుపరిశ్రమ అభివృద్ధి సంస్థ

"హైద్రాబాద్ పట్టుపరిశ్రమ అభివృద్ధిసంస్థ అనువొకసంస్థ రహనుమా" ఎ- దక్కన్ సంపాదకుడు శ్రీ మొహమ్మద్ మంజూర్ హసన్ అధ్యక్షతన స్థాపింప బడింది. ఉపాధ్యక్షుడుగ శ్రీ పెక్ అహమద్ అయూబీ, కార్యదర్శిగ ఇనాయతుల్లాఖాన్, కోశాధికారిగ మొహమ్మద్ గౌస్ మరో15 గురు కార్యవర్గ సభ్యులు కూడ యెన్నుకోబడ్డారు.

పోలీసు శాఖనే మోసగించిన వ్యక్తి

నిజామాబాద్‌లో అరెస్టు, కోర్టులో శిక్ష

నిజామాబాద్, మే 17

నిజామాబాద్‌లో యీమధ్య చిత్తూరు నివాసి శ్రీఈశ్వరరెడ్డి నిజామాబాద్ జిల్లా సూపరింటెండెంటు శ్రీ వెంకటరమణారెడ్డి గా బంధువు అని కొంత మందిని మోసపుచ్చాడు. ముఖ్యంగా పోలీసుకానిస్టేబిల్స్,నిర్బంధికి ప్రమోషన్లు యిప్పిస్తానని వాగ్దానాలుచేసి మోసగించాడు.

ఈవిషయం తెలియగానే పోలీసులు శ్రీఈశ్వరరెడ్డినిఅరెస్టుచేసికోర్టుముందు హాజరుపరిచారు. కోర్టువారు అతని నుంచి 50 రూపాయలు, ఒక లిఖిత పూర్వపు పూచీని తీసుకొని విడుదల చేశారు.

చేనేతకువినియోగించు నూలుపైఎక్సైజుపన్ను తగ్గించాలని శ్రీ కోటయ్య విజ్ఞప్తి

హైద్రాబాద్, మే 17

చేనేత మగ్గాలకు వినియోగించే నూలుపై ఎక్సైజు పన్నులను ఉపసంహరించుటే గాక అన్ని రకాల మిల్లు వస్త్రాలపై అట్టి పన్నులను అధికం చేయాలని, లేకున్న మిల్లుల నుండి పోటీకి తట్టుకోలేక చేనేత పారిశ్రామికులు పెక్కు యిబ్బందుల నెదుర్కొవాల్సివస్తుందని ఆంధ్ర చేనేత కార్మికులసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వగిగడకోటయ్య ప్రధాన మంత్రికి వ్రాసిన లేఖలో ఆభ్యర్థించారు.

గుడ్డుబండి క్రిందపడి ఇద్దరి మృతి

అలహాబాద్, మే 17

ఉత్తర రైల్వేలో ప్రయాగ రైల్వే స్టేషన్ వద్ద యిద్దరురైల్వే ఉద్యోగులు ఒక గుడ్డుబండి క్రిందపడి నిన్న చనిపోయారు.

వీరిరువురు కీమెన్‌గా లైనుమీద ఫిష్‌ప్లేట్లు విగిస్తున్నారట. హఠాత్తుగా ఒక గుడ్డుబండివచ్చి వారికి గ్ర

హెచ్చరిక

ప్రజలను మరియు కార్ఖానా జిందా తిలిస్మాత్‌ను మరియు దాని హక్కుల భంగమునకు దురుద్దేశ్యముతో "జిందా తిలిస్మాత్" యొక్క రెండు డజనుల కంటెయినర్లలో ప్యాక్ చేసి జిందా తిలిస్మాత్ యొక్క కృత్రిమ నకిలీలు "జిందా హయాత్" పేరుతో కొంత మంది మోసకార్లు సప్లయిచేయుచున్నట్లు హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరములు మరియు ఆంధ్రప్రదేశ్ వివిధ జిల్లాకేంద్రములలోని వ్యాపారస్తులనుండి మాకు వార్తలు అందుచున్నవి.

కావున వ్యాపారస్తులు, ప్రజలు మాతో సహకరించి అట్టి మోసగాండ్లను పట్టుకొని పోలీసులకు అప్పజెప్పుచు మాకు తెలియజేయగలరని కోరుచున్నాము. చిన్న వ్యాపారస్తులు, రిటెయిలర్లు, మా స్టాకిస్టుల నుండి మాత్రమే సరుకు కొనగలరు.

స్టాకిస్టులు, హోల్‌సేల్ డీలర్లు, వ్యాపారస్తులు, ఏజంట్లు మా ప్రఖ్యాత ప్రొడక్టులను బజార్లలో తిరుగు వారివద్దను మరియు ఏ యితర మోసగాండ్ల వద్ద కొనవద్దని హెచ్చరించుచు మా వ్యాన్ల నుండి మాత్రమే కొనగలరని కోరుచున్నాము.

పైన పేర్కొనబడిన మోసగాండ్లు తమ వద్దకు వచ్చేయెడల అట్టివారిని వెంటనే పోలీసుకు అప్పగించ గలరు.

అట్టి మోసపు వ్యాపారమునకు ఈ సంస్థ ఎట్టి బాధ్యత వహించదు.

మేనేజర్

కార్ఖానా జిందా తిలిస్మాత్

హైదరాబాద్- (ఆం. ప్ర.)

బాంకాక్‌కు అమెరికా సేనలరాక

అక్కడనుండి థాయి-లావోస్ సరిహద్దుకు దక్షిణానగల ఉడోర్న్‌కు చేరవేయబడుతున్నవట

బాంకాక్, మే 17

లావోస్‌లో పురోగమిస్తున్న కమ్యూనిస్టు దళాలు థాయిలాండ్‌లోకూడా చొచ్చుకు రాకుండా జాగ్రత్తపడుతూ భూభాగాన్ని పరిరక్షించే నిమిత్తం అమెరికా నౌకల్లో సైనికులు యీ ఉదయంనుండి బాంకాక్‌కు చేర్చబడుతున్నారు.

బాంకాక్‌కు అమెరికా నౌకల్లో చేరుతున్న సైనికుల్ని అక్కడికి 18 మైళ్ళ దూరానఉన్న జాన్‌మాంగ్ విమానాశ్రయానికి బ్రిటిష్ సంస్థలు తయారు చేసిన శకటాల్లో చేరవేస్తున్నారు ఆ విమానాశ్రయంనుండి ఆ సైనికుల్ని అమెరికా రవాణా విమానాల్లో ఉత్తర సరిహద్దులకు పంపుతున్నారు.

ఈ ఉదయమే బాంకాక్ కుడిణంగా 35 మైళ్ళదూరాన బాన్ ప్యాన దీముఖద్వారాన నిలిచిఉన్న భారీ యుద్ధనౌకనుండి సైనికుల్ని బాంకాక్ చేర్చడానికి రెండు చిన్న నౌకలతో పాటు 16 హెలికాప్టర్లుకూడా పని చేస్తున్నాయి.

బాంకాక్‌చేరిన సైనికులకు థాయిలాండ్‌లోని అమెరికా రాయబారి కెవెత్‌టాడ్ స్వాగత మిస్తున్నారు.

ఫిలిప్పీన్స్, తకినావాలనుండి నిన్ననే థాయిలాండ్‌కువచ్చిన అమెరికా హెక్కులెస్ విమానాలు నేరుగా చేరుతున్న సేనల్ని థాయిలాండ్-లావోస్ సరిహద్దులకు 30 మైళ్ళ దక్షిణానగలఉడోర్న్‌కు చేరుస్తాయట. నియన్ బ్రైన్‌కు ఎదురుగా ఈ ఉడోర్న్ ఉంది.

కాగా అమెరికా సప్తమ నౌకాదళం నౌకల్లో వస్తున్న 1800 మంది అమెరికా సైనికులుకూడా ఉడోర్న్‌దగ్గర కేంద్రీకరించబడుతారని తెలుస్తున్నది.

సీటో ఇతర సభ్యరాజ్యాలైన బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, పాకిస్థాన్, ఫ్రాన్స్, ఫిలిప్పీన్స్‌లనుండి అందజేయబడగల సహాయాన్ని గురించి ఆలోచించేందుకు రేపు సీటో సమావేశం జరుగగలదని తెలుస్తున్నది.

కాన్‌బెరాలో ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి సర్ గార్ఫీల్డు బార్విక్ నిన్న ఆస్ట్రేలియా పార్లమెంటులో ప్రసంగిస్తూ సీటో ఒప్పందం ప్రకారం గల బాధ్యతల్ని మన్నించడానికి తాము సిద్ధమేనని థాయిలాండ్‌నుండి సైనిక సహాయానికై అభ్యర్థన రాలేదని అన్నాడు. న్యూజీలాండ్ ప్రధాని కిక్ హాలియాకే వెల్లింగ్టన్‌లో ప్రసంగిస్తూ థాయిలాండ్‌కు ఒక చిన్న సైనికదళాన్ని పంపాలని తమ ప్రభుత్వం తలపోస్తున్నట్లు వెల్లడించాడు.

నాలుగో ప్రణాళికలో వంశధారాప్రాజెక్టు నిర్మాణం పూర్తి

లోకసభలో సహాయమంత్రి శ్రీ అలగేశన్ తెలివిడి

న్యూఢిల్లీ, మే 17

ఒకే దశలో వంశధారా ప్రాజెక్టు నిర్మాణం నాలుగో పంచవర్షప్రణాళికలో పూర్తి కాగలదని నేడు లోకసభలో ఇరిగేషన్ శాఖ సహాయమంత్రి శ్రీ ఒ.వి. అలగేశన్ చెప్పారు.

శ్రీ రాజగోపాల రావు అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ప్రస్తుతం యీ ప్రాజెక్టు నివేదిక పరిశీలనలో ఉందని అన్నారు. ఇంకా నిర్మాణానికై యీ ప్రాజెక్టు ఆమోదింపబడలేదనీ 13.60 కోట్లు ఖర్చు అంచనా వేయబడిందనీ కూడా ఆయన తెలిపారు.

జమైకా జాతీయునికి నాటింగ్‌హామ్ మేజిసేటు ఉద్యోగం

లండన్, మే 17

జమైకా జాతీయుడు శ్రీ ఎరిక్ ఐరన్స్ నాటింగ్‌హామ్ మేజిస్ట్రేట్‌గా మే 16వ తేదీన పదవీ స్వీకారంచేశారు. మున్ముందు ఇటువంటి నియామకాలు ఇంకా చాలా జరిగే సూచనలున్నవి.

నాటింగ్‌హామ్‌లో వివిధ జాతుల మధ్య పామరస్యం పెంపొందించే అధికారిగా శ్రీ ఐరన్స్ నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. యుద్ధకాలములో బ్రిటన్‌కు వెళ్ళి రాయల్ వైమానిక దళంలో చేరారు. భార్య బ్రిటిష్ మహిళ. అయిదుగురు పిల్లలున్నారు.

రాకపోకలు

మునిసిపల్ పరిపాలనమంత్రి శ్రీ ఆలపాటి వెంకటామయ్య మే 26వ తేదీరాత్రి 8-15 గంటలకు నెల్లూరు బయలుదేరి వెడతారు. ఆయన 29వ తేదీ ఉదయము 5-35 గంటలకు హైదరాబాదు తిరిగి వస్తారు.

పరిశ్రమలమంత్రి డాక్టరు యమ్. యస్. లక్ష్మీనరసయ్య మే 31వ తేదీ సాయంత్రము 5 గంటలకు అల్వాల్ నుంచి నల్లగొండజిల్లా, భోనగిరి తాలూకా వీరారెడ్డిపల్లికి బయలుదేరి వెడతారు. ఆయన మే 22వ తేదీ సాయంత్రము 7 గంటలకు అల్వాల్ తిరిగి వస్తారు.

ఆర్థిక సహకారశాఖల మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి మే 20 వ తేదీన మెట్టాయపాలెం నుంచి మద్రాసుకు బయలుదేరి వెడతారు. ఆయన అక్కడి నుంచి మే 21వ తేదీన సాయంత్రము 6.05 గంటలకు విమానములో హైదరాబాదు వస్తారు.

4 వ సంయుక్త వారం

మంచి మనసులు

తా: నాగేశ్వరరావు, సావిత్రి, యస్. వి. రంగారావు, జానకి, వానంతి, రమణారెడ్డి, మార్యకాంతం, గుమ్మడి, నాగభూషణం.

నిర్మాత: సి. సుందరం — దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు

కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

శ్రీనివాస్- వరంగల్

తదుపరి మార్పు: అశోక్ - నిజామాబాదు

—శ్రీ ఫిల్మ్స్ విడుదల.

విడుదలకై నిరీక్షించండి

ఉషా ఫిల్మ్స్

* భాగ్యవంతులు *

తా: ఎమ్. జి. రామచంద్రన్, ఎమ్. ఆర్. రాధ, ఎమ్. ఎన్. నంబియార్, రాజసులోచన, ఇ. వి. సరోజ, లక్ష్మీరాజ్యం.

సంగీతం: ఘంటసాల — నిర్మాణం: కె. వి. ఆర్. చౌదరి — దర్శకత్వం: పి. నీలకంఠం

రాబోవు మార్పు

దీపక్ మహల్ హైదరాబాద్ — చిత్రా సికింద్రాబాద్

—వాణీ విడుదల.

నేడే 2-30లకు బ్రహ్మాండమైన విడుదల

శ్రావ్యమైన పాటలు, ఉత్తమ వినోదముతో ప్రముఖ నటవర్గముచే నటించబడిన మనోజ్వల పౌరాణిక చిత్రం

విశ్వశాంతి పిక్చర్స్

దశావతారములు

(తెలుగు)

పాటలు, మాటలు: సముద్రాల (జూనియర్ & సీనియర్) — సంగీతం: పామర్తి — దర్శకత్వం: పి. జి. మోహన్

రీగల్ ఖైరతాబాదు — రహత్ ముషీరాబాదు — చిత్రా సికింద్రాబాదు

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

మరియు రామా- వరంగల్ — అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

నేడే 2-45 కు మహత్తరమైన విడుదల

భర్త సంతోషమునకై తన జీవితమునే త్యాగంచేసిన స్త్రీ పవిత్ర గాథ. అడుగడుగునా భారతీయ మహిళ భక్తిభావనను, చక్కగా చిత్రించిన మనోరంజకమైన చిత్రం.

చిత్రకళా సమర్పించు

ప్రాయశ్చిత్తం

(తెలుగు)

-: తారాగణం :-

* శివాజీగణేశన్

* వి. సరోజాదేవి

దర్శకత్వం: ఎ. భీమ్‌సింగ్

ప్రభాత్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 2-45, 6-15, 9-30 గం॥

—విజయ విడుదల

10 వ సంయుక్త వారం!

జయభేరి భీష్మ

మహోజ్వల మహాభారత కథ...

అధికారం మనులుకోవాలన్నా, పెళ్లిమానుకోవాలన్నా, "అశ్యోకష్టం" అంటాము.

కాని "భీష్ముడు" అరెండింటిని అతి సులువుగా త్యాగంచేశాడు

అందుకే పురుషులలో మహాపురుషుడు "రామారావు" (భీష్ముడు)... చిత్రాలలో మేటి చిత్రం "భీష్మ"

తా: ఎన్. టి. రామారావు, గుమ్మడి, భూపాళ్ళ సీతారామశాస్త్రి, రేలంగి, డా॥ ప్రభాకర్ రెడ్డి, హర్‌నాథ్, నాగభూషణం, అంజలి, జి. వరలక్ష్మి, సూర్యకాంతం.

అశోక్ హైదరాబాద్ — మనోహర్ సికింద్రాబాద్ — మార్కండేయ వరంగల్

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N. NarothamReddy M. A. for the Golkonda Publication Ltd Golkonda Printing Press Hyderabad